VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

సంపుటి 24 సంచిక 19 | విజయవాడ 24-4-74 బుధవారం | 4 పేజీలు 18 పైసలు

గుణము ● రోదుత్వ
అక్షలాడులు సుప్రయోగించు
సంజీవ గూడు పంధ్రపొడి
సమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
అల్ మంటెక్ - నరముల బలవృద్ధి టానిక్
బిజిలా - ఆరోగ్యమును వృద్ధిపరచును
ఒంగోలు కొబ్బరి తైలము
మా స్టాకిస్టులుగా నుండుట మీ కిష్టమేనా!

ఇదిలోకం

"అన్ని కొరతలంటారుగని, గిరాకీలు తుపాకులకు బుల్లెట్లు గిరాకీలేవండి?"

మే 3 కార్యాచరణ

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాపిత హర్తాళ్

వామపక్షాల, ప్రజాసంఘాల పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 22

ధరల పెరుగుదలకు, నిరుద్యోగానికి, బ్లాక్ మార్కెటింగ్‌కు దారితీసిన ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వచ్చే నెల 3 వ తేదీన రాష్ట్రవ్యాపిత హర్తాళ్‌ను పెద్దఎత్తున నిర్వహించి ప్రదర్శనలను సభలను జరుపవలసిందిగా నేడిక్కడ జరిగిన వామపక్ష పార్టీల, ప్రజా సంఘాల ప్రతినిధుల సమావేశం రాష్ట్రప్రజలకు పిలుపిచ్చింది

హర్తాళ్‌ను పూర్తిగావిజయవంతం చేసేందుకు అన్ని స్థాయిల్లోనూ తక్షణ సంయుక్త కమిటీలను ఏర్పరచవలసిందిగా వామపక్ష, ప్రజాతంత్ర పార్టీలకు, గ్రూపులకు, ప్రజాసంఘాలకు విజ్ఞప్తిచేసింది

గన్ పౌండ్రి వద్దగల సర్వాన్ హాల్‌లో యీ సమావేశం జరిగింది

దేశవ్యాపిత కార్యాచరణకు జాతీయ స్థాయిలో సంయుక్త కార్యాచరణకు పిలుపిస్తూ వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు చేసిన ప్రకటన పట్ల సమావేశం హర్షం ప్రకటించింది

మే 3 వ తేదీ జరిగే విరవన కార్యాచరణలో పెద్దఎత్తున పాల్గొనవలసిందిగా గ్రామీణ, పట్టణప్రాంతాలలోని కార్మికులకు ఉద్యోగులకు యీసమావేశంవిజ్ఞప్తి చేసింది

ప్రజల అసంతృప్తిని పక్కదోవపట్టించేందుకు అభివృద్ధి విరోధకపార్టీలు, శక్తులు, స్వార్థపరవర్గాలుచేసే యత్నాలపట్ల అప్రమత్తతతో వుండవలసిందిగా ఈ సమావేశం కోరింది

అధ్యక్షవర్గంలో శ్రీయుతులు నందూరి ప్రసాదరావు, కె ఎల్ మహేంద్ర, కీతర్ సింగ్ లమ్కరీఉన్నారు

తీర్మానాన్ని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ప్రతిపాదించగా రాష్ట్ర సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ టి బాలకోటేశ్వరరావు బలపరిచారు.

తమ్మారెడ్డి ప్రసంగం

ఈ సందర్భంగా ప్రసంగిస్తూ తమ్మారెడ్డి యిలా అన్నారు

మే 3 న జరిగే హర్తాళ్ బహిరంగ ఉద్యమానికి నాంది పలకనున్నది దాన్ని సమైక్యంగా ముందుకు తీసుకెళ్ళాలి భారత ప్రభుత్వ పెట్టుబడిదారీ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది

రూపాయి విలువను 1960 తో పోలిస్తే 29 రెట్లు పడిపోయింది కార్మికుల వినియోగార్థాలో పెద్ద కోతపడింది రాష్ట్రంలో పారిశ్రామిక ఆదాయం చూస్తే 6 9 శాతమే ఉంది. ఇతర ప్రజాసీకంతో పోల్చిచూస్తే 55 లక్షల మంది వ్యవసాయ కార్మిక కుటుంబాల జీవనపరిస్థితులు దుర్భరంగా ఉన్నాయి

వారికి కనీసవేతనాలిచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ దాని అమలుకు తగిన యంత్రాంగం లేదు ప్రకటనలు, వాగ్దానాలూ ఎన్నో వినిపిస్తున్నాయి కానీ ఒకటి అమలు కావడంలేదు అంతగొందికనం, అవినీతితో నిండిపోయిన ఈ యంత్రాంగంపై ప్రభుత్వం ఆధారపడడంవల్లనే యిలా జరుగుతోంది పెట్టుబడిదారీ అభివృద్ధి వంతాలో తెలంగాణలు చేసుకోకుండా ప్రజల జీవన పరిస్థితులు మెరుగుచేయడం కట్టి ప్రజల అసంతృప్తిని పక్కదోవలు పట్టించడానికి అభివృద్ధి విరోధకపార్టీల యత్నాలను ప్రగతిశీల శక్తులు తిప్పికొట్టాలి ప్రజాతిని మెరుగుపరచడానికి వామపక్ష ప్రజాతంత్రశక్తుల సమైక్య కార్యాచరణఅవసరం మే 3 తో యీ కార్యాచరణ ఆగిపోదు. అది నాంది మాత్రమే ఈ పోరాటాన్ని నిరంతరాయంగా కొనసాగించాలి

శ్రీ బాలకోటేశ్వరరావు తీర్మానాన్ని బలపరుస్తూ ప్రజల పరిస్థితి మెరుగుచేయడానికి బహిరంగ నేడిక ఎంతో ఉపయోగపడుతుందన్నారు

సమావేశానికి కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీ, ఎ ఐ టి యు సి, ఎ ఐ టి యు సి, హెచ్ ఎం పి, డ్యాంకు ఉద్యోగుల సమాఖ్య, ప్రదేశ్ ఎన్ జి ఓ అసోసియేషన్, తంతి తపాలా ఉద్యోగుల సంఘం నాలవ తరగతి ఉద్యోగుల సంఘం, ఆర్ పి ఎస్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రైతు సంఘంమొదలయిన 40 సంఘాలు హాజరయ్యాయి

తీర్మానంపై చర్చలో 17 మంది పాల్గొన్నారు మూడున్నర గంటలపాటు జరిగిన

(మిగతా 3 వ పేజీలో)

పాదత్‌పై హత్యాప్రయత్నం విఫలం

పీఠిట్, ఏప్రిల్ 23

గత శనివారం కైరో కిలాపల్లో జరిగిన హత్యా ప్రయత్నంనుండి ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ గాయపడకుండా తప్పించుకోగలిగారని పీఠిట్ వార్తాపత్రిక అల్ నవార్ నేడు ప్రకటించింది

గత గురువారంనాడు సాయంత్రం 6 00 లకు 52 సంవత్సరాల వయస్సు గల అన్వర్ సాదత్ మోటార్ కేడ్‌లో వెళుతుండగా, ఆయనపై హత్యా ప్రయత్నం జరిగింది

ఒక తెలుగు బాటు స్థిర్ అకస్మాత్తుగా తుపాకులతో దాడి జరిపినప్పుడు, కారులో 11 మంది తప్పిపోయినట్లు, 8 మంది గాయపడినట్లు ఈజిప్టు వార్తాసంస్థ తెలియచేస్తోంది.

తప్పిపోయినవారిలో అన్వర్ సయ్యద్‌తో పాటు సాదత్ బాడీగార్డులు వున్నారు.

శ్రీలంకలో కర్ఫ్యూ పొడిగింపు

కొలంబో, ఏప్రిల్ 22

అల్లర్లను విరోధించడానికి నిన్న విధించిన 23 గంటల కర్ఫ్యూను శ్రీలంక ప్రభుత్వం నేడు ఎత్తివేసింది టాస్ తెలిపింది

ప్రదర్శనలు, సభలపై విధించిన నిషేధాన్ని ఎత్తివేయడానికి ప్రతిపక్షం నిన్నటివరకు ప్రభుత్వము చేయలేదు నిన్న అత్యంత ప్రతికూలమైన వాతావరణం" అని అధ్యక్షుడు సిరిమావో బండారునాయకే అధికార ప్రకటనలో చెప్పారు

మే 6 వ తేదీన శ్రీ వెంగళరావు ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, ఏప్రిల్ 23

హైదరాబాద్‌లో కేంద్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు విషయమై తర్పించడానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మే 6 న ఢిల్లీ వెళతారు

సమగ్ర వసతులతో విద్యేతరమైన ప్రకారం కేంద్రవిశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలని వుంది

విశ్వ విద్యాలయాన్ని త్వరగా ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి ఒత్తిడి చేయగలరు

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని సమగ్ర పథకంలో నిర్దేశించిన విధులను కేంద్రం త్వరగా విధులరచేయాలని కూడా ఆయన కోరుతారు.

యుద్ధ ఖైదీల తరలింపు

జనీవా, ఏప్రిల్ 23

అమ్మకవర్ వద్ద వామ పరిహద్దు ద్వారా యూరోజ్ 34 మంది అపీసర్లు పౌర విశ్రాంతులతోపాటు 841 మంది పాకిస్తాన్ యుద్ధ ఖైదీలను పాకిస్తాన్‌కు తరలించారు.

సాంఘిక సంక్షేమశాఖ హాస్టళ్ళ పనితీరు పరిశీలనకు కమిటీ

శ్రీ వంకా సత్యనారాయణ అధ్యక్షతన

హైదరాబాద్ ఏప్రిల్ 23

షెడ్యూలు కులాలు వెనుకబడిన తరగతుల వారికోసం సాంఘిక సంక్షేమశాఖ నిర్వహిస్తున్న ప్రభుత్వ హాస్టళ్ళ పనితీరును పరిశీలించి, వాటి పని తీరును మెరుగుపరచేందుకు తగిన సిఫార్సులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది

ఈ కమిటీ అధ్యక్షులుగా కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ నియమించబడ్డారు

కమిటీసభ్యులుగా శ్రీయుతులు శ్రీ ఎం నానాదాస్, కత్తుల సత్యన్న, జి సూర్యనారాయణ, యం శేషన్న (అందరూశాసన సభ్యులు) నియమించబడ్డారు.

సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ సర్వసభ్యులు ఈ కమిటీ కార్యదర్శిగా వుంటారు

అవసరమని భావిస్తే జిల్లాలలో మా బంధనగరాలలోనూ పని హాస్టళ్ళను ఈ కమిటీ సందర్శించవచ్చు

ఒక మాసం రోజులలోగా ఈ కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుంది

మహారాష్ట్ర ఉపఎన్నికలలో కాంగ్రెసు గెలుపు

పూనా ఏప్రిల్ 23

అహ్మద్‌నగర్ నియోజక వర్గంనుంచి మహారాష్ట్ర శాసనసభకు జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిని శ్రీమతి అతాదాయ్ శ్రీకృష్ణజాంబే పెద్దమెజారిటీతో గెలుపొందినట్లు నేడిక్కడ ప్రకటించబడింది

గత ఆదివారంనాడు ఈ నియోజక వర్గంలో పోలింగ్ జరిగింది

కార్మిక

బొంబాయి, ఏప్రిల్ 23

కార్మిక నియోజకవర్గంనుంచి మహారాష్ట్ర శాసనసభకు జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సుశీల్‌కుమార్ షిండే పెద్ద మెజారిటీతో గెలుపొందారు

ఈ నియోజకవర్గంలోకూడా గత ఆదివారం పోలింగ్ జరిగింది

కాంగ్రెస్ అభ్యర్థికి 28,384 ఓట్లురాగా, ఆయన సమీప ఇండిపెండెంట్ ప్రత్యర్థికి 6718 ఓట్లు వచ్చాయి

కృష్ణానదీ జలాల ట్రిబ్యునల్‌కు రు.41 లక్షలుఖర్చు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

కృష్ణ గోదావరి,నర్మదా జలాల వివాదాలపై ఏర్పాటు చేయబడిన ట్రిబ్యునళ్ళకు మార్చి అంతవరకూ 41 లక్షల 45 వేల 900 ఖర్చుచేయబడిందని జలవిద్యుత్‌కాకి డిప్యూటీమంత్రి శ్రీ సిద్ధేశ్వరప్రసాద్ నేడు లోక్‌సభలో చెప్పారు

ప్రజల దృష్టిని ప్రక్కదార్లు పట్టించేసరిహద్దువివాదాలు

గౌహతిలో శ్రీ రాజేశ్వరరావు ప్రకటన

గౌహతి, ఏప్రిల్ 23

రాష్ట్రాలమధ్య సరిహద్దు వివాదాలను తిరగదోడటానికి, భాషా ప్రాతిపదికపై ఒక రాష్ట్రంనుంచి మరో రాష్ట్రానికి ప్రాంతాలను బదిలీ చేయటానికి తమపార్టీ వ్యతిరేకమని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు నేడిక్కడ పత్రికాగోష్ఠిలో ప్రకటించారు,

అస్సాం,మేఘాలయ సరిహద్దువివాదంపై కమ్యూనిస్టుపార్టీ వైఖరి గురించి విలేకరులు, ప్రజలదృష్టిని ఈ విషయాలోకి మళ్ళించటానికి జరుగుతున్న ఆర్థిక సంక్షోభం అధిక ధరలవంటి సమస్యలను ప్రతిపక్షాలు చేసేందుకు ప్రజలను బహిష్కరణలకు అయనన్నారు

అమెరికా సామ్రాజ్యవాదుల ప్రోత్సాహంతో అభివృద్ధి విరోధక శక్తులు, దేశ భద్రతకు ప్రమాదాన్ని కలుగజేసే వివాదాలను లేవనెత్తుతున్నాయి అస్సాంలో "ఉదయగిరి" రాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలనేవివాదం లాగే దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటుకోసం జరిగే ఉద్యమాలకు రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తికోసంజరిగే ఉద్యమాలకు అమెరికానుంచి నిధులు అందుతున్నాయి కమ్యూనిస్టుపార్టీ వద్ద బయిటపడ్డ సమాచారం వుంది అని ఆయన తెలిపారు

కల్లోలాలను సృష్టించేందుకు "కేంద్రమైన తూర్పు ప్రాంతంలో" అమెరికా దౌత్యాధికారులు, సి ఐ ఎ ఏజెంట్లు పర్యటించటాన్ని కేంద్ర ప్రభుత్వం అనుమతించటాన్ని శ్రీ రాజేశ్వరరావు ఖండించారు.

ప్రమాదకర వివాదాలు

రాష్ట్ర శాసనసభలను, పార్లమెంటును రద్దు చేయాలన్న వివాదాలు అభివృద్ధి విరోధకమైనవి,ప్రమాదకరమైనవికూడా దేశంలో అవాంతరాన్నిసృష్టించి అధికారాన్నిహస్తగతంచేసుకునేందుకుఅభివృద్ధివిరోధకశక్తులు చేస్తున్న ప్రయత్నాలలో భాగమే యివి దేశాన్ని బంధీగా పరచేందుకుఈ డిమాండ్లు దోహదం చేస్తాయని ఆయన తెలిపారు.

గుడ్డి కాంగ్రెస్ వ్యతిరేకతను విడనాడి అభివృద్ధి విరోధకుల ముద్రలను ఓడించేందుకు ఐక్యం కావలసిందిగా వామపక్ష పార్టీలకు శ్రీ రాజేశ్వరరావు విజ్ఞప్తిచేశారు

అభివృద్ధి విరోధక స్వార్థపర వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వాలు లొంగిపోవటంపట్ల తీవ్ర నిరసనను వ్యక్తంచేసి, వామపక్ష ప్రజాతంత్ర శక్తులలో కలసి రావలసిందిగా ప్రగతిశీల భావాలుగల కాంగ్రెస్ వాదులను ఆయన కోరారు

రైల్వే కార్మికుల డిమాండ్లపట్ల మద్దతు

16 లక్షలమంది రైల్వే కార్మికుల న్యాయమైన కనీస డిమాండ్లకు శ్రీ రాజేశ్వరరావు తోడ్పాటును ప్రకటించారు. రైల్వే ఉద్యోగుల డిమాండ్లను ఆమోదించక పోవటం వల్ల ఉత్పన్నమయ్యే పరిణామాలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందని ఆయన హెచ్చరించారు.

ఇట్జాక్ రాబిన్ ఎన్నిక

ఇజ్రాయిల్ లేబర్‌పార్టీ నాయకులుగా

టెల్‌అవీవ్, ఏప్రిల్ 22

ఇజ్రాయిల్ మాజీ సైన్యాధిపతి ఇట్జాక్ రాబిన్ ప్రధానమంత్రి శ్రీమతి గోల్డామేర్ స్థానంలో లేబర్‌పార్టీ నాయకులుగా నేటి రాత్రి ఎన్నికయ్యారు

రాబిన్ వాషింగ్టన్‌లో ఇజ్రాయిల్ రాయబారిగా పనిచేశారు

రహస్యంగా జరిగిన ఓటింగ్‌లో రాబిన్‌కు 298 ఓట్లు రాగా, ఆయన ప్రత్యర్థి షిమన్ పేరెస్‌కు 264 ఓట్లు వచ్చాయి.

రాబిన్ వయస్సు 52 సంవత్సరాలు. ఇజ్రాయిల్ అధ్యక్షులు రాబిన్‌ను మంత్రివర్గం ఏర్పరచవలసిందిగా కోరుతారు

21 రోజులలో రాబిన్ మంత్రివర్గం ఏర్పరచాలి తరువాత వీరు కాసర్లమెంట్‌కు మరో 21 రోజుల వ్యవధి కోరవచ్చును. అన్నటికీకూడా మంత్రివర్గంఏర్పాటుకాకపోయినట్లయితే దేశాధ్యక్షులు మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఇతర పార్టీల నాయకులను కోరవచ్చును. లేదా తిరిగి ఎన్నికలు జరపాలి.

శ్రీ మదియలగన్ నియామకం

తమిళనాడుప్రణాళికాసంఘం ఉపాధ్యక్షునిగా

మద్రాసు, ఏప్రిల్ 23

తమిళనాడు ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షులుగా శాసనసభ మాజీ స్పీకర్ శ్రీ కె ఎ మదియలగన్‌ను నియమిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడు ప్రకటించారు. శ్రీకరుణానిధి ప్రణాళికాసంఘం అధ్యక్షులు

స్పీకర్ పదవినుండి తొలగించిన అనంతరం అన్నా డి యం. కె లో చేరిన శ్రీ మదియలగన్ తిరిగి డి యం కె లో చేరిన విషయం పాఠకులకు విదితమే

'అత్యవసర సరుకులపై ప్రభుత్వ అజమాయిషీ'

ప్రభుత్వం వెనుకాడదని రాజ్యసభలో శ్రీ గణేష్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

ధరలు పెరిగిపోతున్న దృష్ట్యా, అత్యవసర వస్తువులను ప్రభుత్వం పూర్తి అజమాయిషీ క్రిందికి తీసుకోవడానికి వెనుకాడేదేదని ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె ఆర్ గణేష్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ప్రస్తుత ధరల పరిస్థితి ఆందోళన కలగచేస్తోందని, ఈ పరిస్థితిని అదుపుచేయనిచో రాజకీయ, సాంఘిక దుష్పరిణామాలు తప్పవివరిగా ఏర్పడతాయని అన్నారు

ఈ సంవత్సరం ఫిబ్రవరి 23 - మార్చి 30 తేదీలమధ్య ధరల సూచీలో అన్ని వస్తువుల ధరలు 2 5 శాతం పెరిగిపోయాయని ఆహార వస్తువుల ధరలు 1 5 శాతం పెరిగాయని కోసేన్ ధర నివారణగా పెరిగిందనీ చెప్పారు

1974-75 బడ్జెటు ప్రతిపాదనలు ధరలు పెరుగుదలకు కొంతవరకు కారణమనీ 1973 మే నుండి బ్యాంకు వడ్డీ రేటు హెచ్చింపడంద్వారా సుమారు రు 400 కోట్లు బ్యాంకు డిపాజిట్లను దుబారా యివ్వడానికి వీలుకాకుండా చెయ్యడంద్వారాపొదుపు విధానం తీవ్రతరం చెయ్యబడిందనీ చెప్పారు

వర్షపాతంగా 1973 74 సంవత్సరంలో దిగుబడి సరవరా అభివృద్ధిరేటు 1972 73 లో 10 7 శాతం వుండగా 14 4 శాతానికి తగ్గినట్లు చెప్పారు

1973 అక్టోబరు అఖరుకు, 1974 మార్చి అఖరుకు మధ్య డబ్బాలు రు. 15 కోట్లు తగ్గాయనీ, అదే కాలంలో రిజర్వుబ్యాంకు ప్రభుత్వానికి యిచ్చే రుణం కూడా రు. 51 కోట్లు తగ్గిందనీ చెప్పారు.

పశ్చిమాసియా దేశాలకు ఎగుమతులు పెంచే పథకం

రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

మూడు దిగుమతి ఖర్చు పెరగడం దృష్ట్యా పశ్చిమాసియా దేశాలకు ఎగుమతులను పెంచడానికి అవసరమైన ఒక పథకాన్ని ప్రభుత్వ వాణిజ్యసంస్థ రూపొందించిందని వాణిజ్యశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎ పి జార్జి నేడు రాజ్యసభలో తెలిపారు

సిమెంటు ఇనుపతీగయ్యం పంచదార, వస్త్రాలు జూట్ వస్తువులు మసాలా దినుసులు ఎగుమతి చేయబడతాయని తెలిపారు

రు 27392 డెమరేజి చెల్లింపు

బొంబాయి రేవులో దిగుమతి అయిన మ్యూస్ ప్రింటుకు ప్రభుత్వ వాణిజ్యసంస్థ రు 27 92 లు డెమరేజి క్రింద చెల్లించాల్సి వచ్చిందని నేడు రాజ్యసభ సభలో తెలియచేయబడింది

గుజరాత్‌లో ఎన్నికలు జరపాలని డిమాండు

గుజరాత్, పదుచ్చేరిలలో ఎన్నికలు ఆగస్టులోపల జరపాలని, లేకపోతే రాష్ట్రపతి ఎన్నిక వాయిదా వేయాలని నేడు లోక్‌సభలో సోషలిస్టుపార్టీ సభ్యులు శ్రీ మధు లిమాయే డిమాండు చేశారు.

మందుల పరిశ్రమపై ఉన్నతాధికార కమిటీ

కల్తీదార్లను కఠినంగా శిక్షించాలని రాజ్యసభలో సభ్యుల డిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

మొత్తం మందుల పరిశ్రమపై పరిశీలనకు ఉన్నతాధికార కమిటీ ఏర్పాటు చేయాలని నేడు రాజ్యసభలో పలువురు సభ్యులు డిమాండ్ చేశారు

ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న కల్తీదారులను తీవ్రంగా శిక్షించాలని డిమాండ్ చేశారు

ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కరణ్ సింగ్ సభ్యుల డిమాండుకు సమాధానం చెప్పుతూ యీ మందుల నాణ్యతను పరిశీలించడానికి పెట్రోలియం రసాయనాల శాఖ యిప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసిందని అన్నారు

ఈ కమిటీతో పార్లమెంటు సభ్యులుకూడా వున్నారని అన్నారు అయితే మరో కమిటీ

(మిగతా 3 వ పేజీలో)

రైల్వే సమ్మెపై వాయిదా తీర్మానం

లోక్‌సభలో శ్రీ ఎస్. ఎం. బెనర్జీచే; స్పీకర్‌చే అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

రైల్వే ఉద్యోగులు జరుపతలపెట్టిన సమ్మెపై నేడు లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎస్ ఎం. బెనర్జీ వాయిదా తీర్మానం ప్రతిపాదించారు

వాయిదా తీర్మానాన్ని అనుమతించేందుకు స్పీకర్ థిల్లాన్ నిరాకరించారు అయితే ఈ సమస్యను మరో రూపంలో తర్పించే అవకాశాన్ని కల్పించేందుకు ఆయన అంగీకరించారు

అనేక రైల్వే యూనియన్లు సమ్మె నోటీసును జారీచేయడంతో రైల్వేలలో తీవ్ర పరిస్థితి ఏర్పడిందని శ్రీయుతులు యస్ యం బెనర్జీ, జ్యోతిర్మయిబాసు, దినేష్ భట్టాచార్య, మధుదండావతే, శ్రీ మతి పార్వతీకృష్ణన్ ప్రభృతులు అన్నారు

పరిస్థితి చేయిదాటి పోకముందు సభలో ఈ విషయంపై చర్చ జరగాలని వారు కోరారు రైల్వే ఉద్యోగుల సమ్మెవల్ల తీవ్ర పరిణామాలు ఏర్పడుతాయని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ పరిస్థితిప్రతను గుర్తించాలని కోరారు

ఈ విషయంపై సభలో ఒక ప్రకటన చేయవలసిందిగా రైల్వేమంత్రిని వారు కోరారు

ప్రభుత్వం కొందరు రైల్వే కార్మికులను అరెస్టుచేసి నిర్బంధించి చర్యలను పాల్పడ టాన్ని కొందరు సభ్యులు విమర్శించారు

ఈ విషయాన్ని సభలో గతంలో ప్రస్తావించినప్పుడు, సభలో ఒక ప్రకటన చేయవలసిందిగా డిప్యూటీ స్పీకర్ రైల్వే మంత్రిని కోరటాన్ని సభ్యులు నేడు ప్రస్తావించారు. అలా జరిగి వుంటే మంత్రి ప్రకటన చేసేట్లు చూడగలనని స్పీకర్ హామీ ఇచ్చారు.

శాంతియుత సహజీవన సూత్రప్రాధాన్యత

కాంగ్రెస్ మహాసభలో బ్రెజ్నెవ్ ప్రసంగం

మాస్కో, ఏప్రిల్ 23

అభివృద్ధి విరోధకశక్తుల సామ్రాజ్యవాద దురాక్రమణ మానుకోవటం ప్రపంచశాంతికి ఆటంకం కలగకుండా ఉండేటట్లు చూడటం ప్రపంచ ప్రజలందరి కర్తవ్యమని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్ నేడిక్కడ చెప్పారు

సోవియట్ కాంగ్రెస్ 17 వ మహాసభలో ప్రసంగిస్తూ బ్రెజ్నెవ్ యిలా చెప్పారు శాంతియుత సహజీవన సూత్రం అంతర్జాతీయ సంబంధాల అనుభవంలో లోతుగా పాదుకొనివోయిన అనుయోజ్య ప్రమాణాన్ని దూరంగా నెట్టివేస్తోందని అన్నారు

అటువంటి పరిణామం అభివృద్ధి మానవ జాతి ప్రయోజనాలకు తోడ్పడి సామాజిక అభివృద్ధి ప్రజల సామాజిక జాతీయ విముక్తికై పోరాడేందుకు అత్యంత అనుకూలమైన పరిస్థితులను సృష్టిస్తుందని బ్రెజ్నెవ్ తప్పినట్లు టాస్ తెలిపింది

పార్టీ, ప్రజలు, రచయితలను, కళాకారులను ఉద్దేశించి, సినిమా కళాకారులను ఎంతగానో పలకనిస్తున్నారని, వారు సృష్టించిన కళాఖండాలలో వాస్తవ మానవ జీవితాన్ని ప్రతిబింబించడమేకాక కమ్యూనిజంకోసం స్వార్థరహితంగా కృషి చెయ్యవలసిందిగా సోవియట్ ప్రజలను ఉత్సాహ పరుస్తాయని తెలిపారు

మన సాహిత్యం వీర సోవియట్ ప్రజల రక్తమాంసాలతో కూడివుంటుందనీ మన దేశంతోపాటు మన సాహిత్యం కళలు పెరిగి పరిణతి చెందాయనీ, శిఖరాగ్రాలకు చేరుతుందనీ చెప్పారు

గుత్తపెట్టుబడిదారులను బుజ్జగించే ప్రభుత్వధోరణి

రాజ్యసభలో శ్రీ భూపేష్ విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

బడా వ్యాపారులను సంతృప్తి పరిచేందుకై జాతీయకరణ విధానానికి వ్యతిరేకమైన అదే దేశ ఆర్థికాభివృద్ధికి విఘాతం కలిగిస్తుందని నిన్న రాజ్యసభలో కమ్యూనిస్టువక్త నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా ఎద్దుత్వాన్ని హెచ్చరించారు

పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖ పని తీరుపై జరిగిన చర్చలో పాల్గొంటూ గుత్తపెట్టుబడిదారుల అవసరాలకు క్రిందగల ప్రైవేటీ రంగానికి అనుకూలంగా పారిశ్రామిక విధానంలో చూపు ప్రమాదకర లోటుకి దిగ్భ్రమలని హెచ్చరించారు

చర్చలో పాల్గొన్న అనేకమంది సభ్యులు దేశంలో పారిశ్రామిక ఉత్పత్తి పడిపోవటం పట్ల తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు

పిట్టలు కాకాజకుపుట్టు బహుళ జాతి గోలియు నంబంధాలు దేశ ఆర్థిక సమాజక జీవనానికే హానికరమని శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు

ఖరగ్‌పూర్ పెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ గవర్నర్లబోర్డు చైర్మన్‌గా శ్రీ ఎ ఎన్ హక్సర్‌ను నియమించబడాన్ని ఆయన విమర్శించారు.

చర్చను ప్రారంభించిన డి యం కె సభ్యులు శ్రీ యస్ యస్ మరిస్వామి మాట్లాడుతూ ఎన్నికల సమయాల్లో ప్రభుత్వ లైసెన్సింగ్ విధానంలో అకస్మాత్తుగా మార్పులు జరుగుతున్నయన్నారు

ప్రధాన పరిశ్రమలకు సంబంధించి లక్ష్యాలను సాధించలేకపోవటాన్ని జనసంఘ సభ్యులు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి విమర్శించారు

ప్రస్తుత పారిశ్రామిక విధానాన్నిపూర్తిగా సవరించవలసిన అవసరం ఎంతైనా వున్నదని కాంగ్రెసు సభ్యులు శ్రీ హెచ్ డి మాలవ్యా అన్నారు

ప్రయత్నిరంగ పరిశ్రమల నిర్వహణకు దేశాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న పారిశ్రామిక విధానం కావాలని అన్నారు

గత మూడు నాలుగు సంవత్సరాలుగా నడుస్తున్న ఎదురుదెబ్బలమైన విధానాలవల్లనే ఉత్పత్తి తగ్గిందని కాంగ్రెసు సభ్యులు శ్రీ కుదక్కి అన్నారు

బడా వ్యాపారస్తులు, సంప్రదించి ప్రభుత్వం పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాన్ని రూపొందిస్తున్నదని మార్క్సిస్టు సభ్యులు శ్రీ విరేన్ షౌక్ అన్నారు.

విజయవాడలో
నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత
105 8 ఫారన్‌హైట్ డిగ్రీలు.

గుల్బర్గాలో కాంగ్రెస్ ఆధిక్యత

గుల్బర్గా, ఏప్రిల్ 23

గుల్బర్గా నియోజకవర్గ నుంచిలోక్‌సభకు జరిగిన ఉప ఎన్నికలో నాలుగు అసెంబ్లీ నియోజక వర్గాల ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సిద్ధారామరెడ్డి 55 వేల ఓట్ల అధిక్యతతో వున్నారు

మరో నాలుగు అసెంబ్లీ నియోజక వర్గాలలో ఓట్ల లెక్కింపు జరుగవలసివుంది

రైల్వేమంత్రిత్వశాఖ ప్రతినిధి బెదిరింపు

న్యూఢిల్లీ ఏప్రిల్ 23

దేశరక్షణ నిబంధనం క్రింద రైల్వేలలో సమ్మె నిషేధించిన జడ్జీ నంబుదువల్ల రైల్వే మంత్రిలాలకు ఇచ్చిన సమ్మె నోటీసులు చట్టవిరుద్ధమైనవని రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పుకున్నారు

రైల్వేలలో సమ్మెనునిషేధిస్తూ జారీచేయబడినఉత్తర్వులు1974మేనెల నుంచుకూడుకుంటున్నాయి ఈ ఉత్తర్వులను వ్యతిరేకించే వారిపై చట్టప్రకారం తర్వాతలు తీసుకోబడతాయని ఆయన బెదరించారు

నిన్న డిప్యూటీ రైల్వేమంత్రితో తర్పణ జరిపిన రైల్వేయూనియన్ల నాయకులు ఈ నెల 27 న తిరిగి తర్పణ జరిపేందుకు అంగీకరించారని ఆ ప్రతినిధి చెప్పారు.

విశాలాంధ్ర

1974 ఏప్రిల్ 24 బుధవారం

వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యతకు తోడ్పడే మే 3 నిరసన కార్యాచరణ ప్రాధాన్యం

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు వివరణ

(విశాలాంధ్ర విలేకరి)

కలకత్తా ఏప్రిల్ 23

మే 3 వ తేదీన అఖిలభారత నిరసన కార్యాచరణను విజయవంతం చెయ్యడానికి కృషి చెయ్యవలసిందిగా అన్ని వామపక్ష పార్టీలకు భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడు ఒక పత్రికా ప్రకటనలో పిలుపునిచ్చారు.

ఇటీవలఢిల్లీలో జరిగిన వామపక్ష పార్టీల సమావేశానికి, ఆ సమావేశం ఆమోదించిన తీర్మానానికి మరి కొంత వివరణ ఇవ్వడం దాన్ని అర్థంచేసుకోడంలో ఆదికతకు ప్రాధాన్యత ఇవ్వడం ఆ సమావేశంలో పాల్గొనిన పక్షాలు అవి వ్యక్తపరిచిన అభిప్రాయాలు అవి ఒక నిర్దిష్ట పరిస్థితిలో ఆచరణ సాధ్యమయ్యే పరిష్కారాలు వంటివి వ్యక్తం చేయడం తప్పనిసరి అయ్యింది. సమావేశం పాల్గొనిన విషయాలను గిర్నార్ దేశాయ్ తదితరులు పత్రికా సమావేశంలో వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న పెట్టుబడిదారీ సంబంధాల, ప్రజల కష్టాల కారణాలకి దేనికి అవకాశం ఇవ్వకుండా అవినీతి అక్రమాలకు అన్నిరకాలుగాను ప్రజల దృష్టి మళ్లిస్తున్నాయి కాన్సి ఎన్నికలలో పాదించిన ప్రయోజనాలు, కాంగ్రెస్‌లోని అభివృద్ధి నిరోధకులతోనూ అన్ని పాలకవర్గ, ప్రజాతంత్ర పార్టీలు పూర్తి ఐక్యతను పాటించడమే అసలు భయపడ్డ అంశం కారణం ఎక్కడా అభివృద్ధి నిరోధకులు కొనసాగిస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన హెచ్చరిక పట్ల వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదనను హర్షించిన పార్టీ పాలించిన ప్రదేశాలలో కొంతమంది విమర్శిస్తున్నారు తరిగ ఎన్నికలలో ఓడిపోవడం కాంగ్రెస్ అభ్యర్థులు కొన్ని రాష్ట్రాలలో కమ్యూనిస్టుపార్టీ పరిస్థితి యిబ్బందికరంగా మారిందనీ కొందరు మరికొందరు వారి పరిస్థితి అయోమయంగా ఉందనీ అంటున్నారు. ఇలాంటి అభిప్రాయాలు ఏర్పడడానికి కారణం ఎన్నికల ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడమే. ఇలాంటి అభిప్రాయాలు ఏర్పడడం సహజమే. ఎన్నికల ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం ఆ ఫలితాలు ఎలా ఉన్నా ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా ఎన్నికల

పారిశ్రామిక సంబంధాలపై తాతా మహోపదేశాలు!

మద్రాసు, ఏప్రిల్ 24

పారిశ్రామిక వివాదాలలో మంత్రుల జోక్యం, శాస్త్రీయ, మధ్యవర్తిత్వ నిర్ణయాల వివారించబూనికి ఉన్నతాధికార పారిశ్రామిక సంబంధాల కమిషన్‌ను ఏర్పాటు చేయాలని భారత యజమానుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ సామర్ హెచ్. తాతా నేడు సూచించారు.

సమాఖ్య 41 వ వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వున్న మధ్యవర్తిత్వ పద్ధతికి ప్రత్యామ్నాయాన్ని అమలు పరిచేదాక ప్రస్తుతం నెలకొనివున్న పారిశ్రామిక అశాంతిని తొలగించడం సాధ్యపడని అన్నారు.

ఆస్ట్రేలియాలో మాదిరిగా, పారిశ్రామిక సంబంధాల కమిషన్‌ను ఏర్పాటు చేయాలని జాతీయ లేబర్ కమిషన్ సిఫారసు చేసిందని అన్నాడు.

త్రైపాక్షిక సమావేశంలో అంగీకరించినట్లుగా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు యీ సిఫారసును అమలు పరచడంలేదని అన్నాడు

పారిశ్రామిక వివాదాలలో మంత్రుల జోక్యంపట్ల ఆయన "ఆందోళన" వెల్లడించారు, ఇటీవల జరిగిన కలకత్తా జూట్-పారిశ్రామికులు బొంబాయిలో కార్మికుల సమ్మెలు పారిశ్రామిక సంబంధాలపద్ధతిలోని "అందోళనకరమైన ఈ అంశాన్ని" తెలియజేస్తున్నాయని అన్నారు.

మంత్రుల జోక్యంవల్ల సుదీర్ఘ తర్జనభర్జనలు రెండు సంవత్సరాలలో పేరుకు ఒప్పందాలను కుదుర్చుకొనడం జరిగిందని అన్నారు.

దేశ జనాభా విపరీతంగా పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితులలో "సమ్మెలు, లాకౌట్ల" వల్ల ఇప్పటికే పరిణామాలు ఎక్కువగా ఉన్నాయి కనుక ఇవి ఆగిపోయేదిలో దేశం లేదని ఆయన అన్నారు.

"ప్రతి కార్మికమంత్రి తన హయాంలో తన శక్తిమేరకు కార్మిక సంక్షేమాన్ని అభివృద్ధి చేసే అవకాశాలు ముందు పారిశ్రామిక సంబంధాలకు, శాంతికి సుస్థిర ప్రాంతపరిచేసే అవకాశాన్ని విస్మరించడం యాదృచ్ఛికమా?" అని ఆయన అన్నారు.

ప్రపంచ వ్యాపితంగావున్న ద్రవ్యోల్బణ అనేక దేశాలను గందరగోళంలో పడవేసింది. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న అనేక ఆర్థిక సమస్యలకు ప్రభుత్వాన్ని నిందించడం సమంజసంకాదు. అయితే ప్రకాలంలో పరైన తర్కాలు తీసుకోవడంద్వారా ద్రవ్యోల్బణ ప్రభావం తీవ్రతను తగ్గించవచ్చునని ఆయన అన్నారు.

ధరలు పెరిగినమాట వాస్తవమే, అయితే కేవలం యీ సమస్య పారిశ్రామిక కార్మికుల సంబంధించినదేకాదు. అందువల్ల వారి వల్ల సామూహిక చూపుతూ వారికన్నా ఎన్నో రెట్లు దుర్భరపరిస్థితులలో జీవిస్తున్న అక్షరాది వ్యవసాయ కార్మికులు, స్వతాదాయవర్గాల వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవటం విచారకరం అన్నారు.

పారిశ్రామిక వివాదాల పరిష్కారంగా సంప్రదింపులు, పరిష్కారానికి వున్న యంత్రాంగాన్ని కాదని "కమిటీ అత్యున్నత అధికార మన్నట్లుగా మంత్రులు జోక్యం చేసుకుంటున్న తీరును" ఆయన విమర్శించారు.

సమ్మె తప్పనిసరైనదా కాదా అనే విషయం లేకుండా సమ్మె హక్కును ప్రాథమిక హక్కుగా స్థాయికి దింపిన ప్రభుత్వం, యజమానులు లాకౌట్లు పక్షపాతంవద్దని మాత్రం ఉత్తర్వు లేదలు విడ్డూరమైన విషయమన్నారు.

ఇండియన్ ఎయిర్ లైన్స్‌వారు ఇటీవల సమ్మె సందర్భంగా లాకౌట్ ప్రకటించి దురుసుగా వ్యవహరించినందువల్ల వచ్చిన పర్యవసానాలను ప్రస్తావించారు.

డి.యం.కె. అవినీతి చర్యలపై విచారణకై డిమాండ్

తమిళనాడు ముస్లింలీగు మహాసభ తీర్మానం

సేలం, ఏప్రిల్ 22

పాన్పిడి పోరాటంతో, అవినీతి చర్యలకు పాల్పడిన డి. యం. కె ప్రభుత్వంపై విచారణ జరిపించాలని, ముస్లింలీగ్ నుండి విడిపోయిన తమిళనాడు ముస్లింలీగు ప్రథమ మహాసభ డిమాండు చేసింది.

నిన్న ఇక్కడ జరిగిన మహాసభ ఒక తీర్మానంలో డి.యం.కె ప్రభుత్వం పూర్తిగా మద్య నిషేధాన్ని అమలు చేయడంలో విఫలమయ్యిందని, హిందీ భాషను వ్యతిరేకించే పేరుతో సాధారణ నుండి ప్రజలపై ఉద్దూను తొలగిస్తున్నదని, ఉర్దూ భాష అభివృద్ధికి రక్షణ కల్పించాలని కోరింది.

వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో; పుదుచ్చేరిలో జరగబోయే సాధారణ ఎన్నికల్లో కన్యూనిస్టు పార్టీ, అన్నా డి. యం. కె. తదితర పార్టీలతో పొత్తును కొనసాగించాలని మరొక తీర్మానంలో పేర్కొన్నది.

ఇండియన్ ఎయిర్ లైన్సు ఆదాయం తగ్గుదల

న్యూఢిల్లి, ఏప్రిల్ 22

ఇంధనపు ధరలు పెరగడంచేత ఇండియన్ ఎయిర్ లైన్సుకుదించిన 103 రూట్లలో కి రూట్లలో మాత్రమే అదనపు ఆదాయాన్ని పొందగలుగుతుంది.

మార్చి 25 తేదీన ఇంధనపు ధరలు పెరిగిన తదుపరి రూట్ల ఆదాయ వ్యయాలపై కాల్కులేషన్ జరుపగా చేసిన లెక్కల ప్రకారం ప్రస్తుతమున్న టారిఫ్ పద్ధతి ప్రకారం ప్రస్తుతమున్న టారిఫ్ పద్ధతి వలన రు. 20.61 కోట్ల రూపాయల నష్టం గలదని తేలింది.

ప్రస్తుత టారిఫ్‌ను 25 శాతం పెంచినట్లయితే యీ లోటు భర్తీఅయి రు. 5 లక్షల అదనపు ఆదాయం సమకూరుతుందని కాల్కులేషన్ అంచనాలు తెలుపుతున్నాయి.

మాస్కోలో లెనిన్ జయంత్యుత్సవం

మాస్కో, ఏప్రిల్ 22

సోవియట్ యూనియన్ స్థాపకులు లెనిన్ 104 వ జయంతి సందర్భంగా నేడు క్రెమ్లిన్‌లో పెద్దసభ జరిగింది.

లెనిన్ చిత్రంతో అలంకరించబడిన వేదికపై కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్, రాజ్యాధ్యక్షుడు పోడ్గోర్నీ ప్రధాని కోసిగిన్ తదితర అత్యున్నతపార్టీ ప్రభుత్వాధికారులున్నారు.

"లెనిన్ వేసినబాటలో కమ్యూనిజంవైపు" అన్న అంశంపై పొలిట్‌బ్యూరో ప్రత్యామ్నాయ సభ్యుడు కోరోట్‌చెంకోవ్ 1గంట సేపు ప్రసంగించాడు.

చైనా రాయబారి వాకౌట్

చైనా నాయకత్వం ప్రమాదకర విధానాలు "శాంతియుత సహజీవనానికి వ్యతిరేకంగా కేంద్రీకరించబడ్డాయి. అని సామ్రాజ్యవాదులకువిరోధాలవుతున్నాయి" అని పోలండ్ చెప్పినందుకు చైనా రాయబారి తన అసహనాన్నుండికో సభనుంచి వెళ్ళిపోయాడు.

కశ్మీర్ పోలిస్ ఆఫ్ కాంగ్రెస్ పెన్ వెబ్సైట్ రాయబారి లియూహీ చువాన్‌ను ఎలక్షనులు ప్రశ్నించగా వాకౌటుకు కారణాలు చెప్పేందుకు ఆయన నిరాకరించాడు

ఉపఎన్నికలపై ఆంధ్రప్రభ తప్పుడు వార్తలకు ఖండన

విజయవాడ, ఏప్రిల్ 21

జగ్గయ్యపేట, వుయ్యూరు నియోజక వర్గాలలో ఒకవంతిక పరంగా కాంగ్రెసు అభ్యర్థులను కమ్యూనిస్టుపార్టీ బలపడుతున్నట్లు ఆంధ్రప్రభ ఈరోజు ప్రకటించిన వార్త "పూర్తిగా అవాస్తవం కల్పితం" అని జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జె. ఎస్. ఆర్. ఆంజనేయులు నేడిక్కడ ఖండించారు.

"జగ్గయ్యపేటలో కాంగ్రెస్ అభ్యర్థి జమీందారిణి. ప్రజాతంత్ర సాంప్రదాయాలు లేని వ్యక్తి అభ్యుదయవాదులు అసలేవూన్నారు. సామాన్య ప్రజలను అందుబాటులో లేని వ్యక్తి అలాంటి వ్యక్తిని కమ్యూనిస్టుపార్టీ బలపరిచే సమస్యేలేదు" అని ఆయన స్పష్టం చేశాడు. పైగా కాంగ్రెస్‌సుబలపరచాలని "త్రిపాంతి సూపిట్ నిర్ణయించిందనడం పూర్తిగా అబద్ధాలన్న" అని చెప్పాడు.

"వుయ్యూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిలేనిగాని, వేరొకఅభ్యర్థినిగాని కమ్యూనిస్టుపార్టీ బలపరచడంలేదు. కమ్యూనిస్టు పార్టీ వైఖరి గురించి లోగడ ప్రకటించాం.

కమ్యూనిస్టుపార్టీ ఏ దశలో కూడా ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ రంగారావును బలపరచలేదు. మొదట్లో రంగారావు బలపరచడానికి ఒప్పుకుని కాంగ్రెస్‌కు ఖరారిన ఒప్పందం పరిణామంగా మద్దతును ఉపసంహరించుకుందని ఆంధ్రప్రభ ప్రకటించిన వార్త శుద్ధ అబద్ధం. ఇలాంటి అబద్ధపు వార్తలు ప్రకటించడం గర్హనీయం."

"ఈ రెండు నియోజక వర్గాలలో మాకు అభ్యర్థులు లేనందున ఏ అభ్యర్థిని బలపరచకూడదని కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించింది. ఇప్పటికీకూడా అదే మా విధానమని తెలియజేస్తున్నాను"

ఆభరణాలు, రత్నాలు ఎగుమతి

బొంబాయి, ఏప్రిల్ 24

1973 ఫిబ్రవరిలో రత్నాలు, ఆభరణాలు రు. 522.11 విలువ చేసేవి ఎగుమతి అయ్యాయి. 1974 ఫిబ్రవరిలో రు. 627.28 లక్షలు జరిపు చేసేవి ఎగుమతి అయ్యాయి. అంటే ఇది గత సంవత్సరపు ఫిబ్రవరినెలలో ఎగుమతి అయినదాని కన్నా 20 శాతం ఎక్కువ

రత్నాలు, ఆభరణాల కన్నా వజ్రాలు ఎగుమతి ఎక్కువగా జరుగుచున్న 1974 ఫిబ్రవరిలో యిది రు. 538.34 లక్షల విలువ గలవి ఎగుమతిఅయ్యాయి, గత సంవత్సరం ఇదే నెలలో రు. 431.09 లక్షల విలువగలవి ఎగుమతిఅయ్యాయి.

1974 ఫిబ్రవరిలో జరిగిన ఎగుమతులలో హాంకాంగ్ రు. 180 89 లక్షలు, అమెరికా రు. 112 57 లక్షలు, బెల్జియం రు. 75.70 లక్షలు, జపాన్ రు. 56 11 లక్షలు, పశ్చిమ జర్మనీ రు. 49.25 లక్షల విలువగల రత్నాలు ఆభరణాలు కొన్నాయి.

1973-74 సంవత్సరానికి రత్నాలు, ఆభరణాల ఎగుమతిలక్ష్యం రు. 100 కోట్లుగా నిర్ణయించడంజరిగింది అయితే 11 నెలల్లోనే రు 91 కోట్ల మేరకు ఎగుమతి జరిగింది. వీని తయారీకి అవసరమైన ముడి సరుకు లన్నీ విదేశదిగుమతులపై ఆధారపడి వుండటం కొంగిందినదో ఎగుమతులను యింకా పెంచే అవకాశాలున్నాయని రత్నాలు, ఆభరణాల ఎగుమతి అభివృద్ధిసమితి భావిస్తున్నది.

హర్తాళ్ పిలుపు

(1 వ పేజీ తరువాయి)

సుదీర్ఘ తర్వాత రాష్ట్ర మార్క్సిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ మోటూరి హనుమంతరావు సమాధాన మిచ్చారు.

శ్రీ మోటూరి వివరణ

"సిద్ధాంతం మీద భిన్నాభిప్రాయాలున్నప్పటికీ తక్షణ సమస్యలపై కనీసకార్యక్రమం ప్రాతిపదికగా బహుళకార్యాచరణకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలి. ఏకతవర్గాల అవేదన విచారణకు బహుళకార్యాచరణే మార్గం ఈ తీర్మానంలో వ్యక్తంచేసిన అభిప్రాయాలతో ఏకీభవించే శక్తులూ, పార్టీలూ రాష్ట్రంలో యింకా కొన్ని ఉన్నాయి. వాటి అరికి మా ఆహ్వానం. అభివృద్ధి నిరోధకులపై జరిపే పోరాటం, ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టడానికి సాగే పోరాటంలో అంతర్భాగమే జాతీయ స్థాయిలో జాతీయ పార్టీలు అనేకం పిలుపులో పేర్కొన్నట్లుగా అన్ని జాతీయ ప్రజాతంత్రపార్టీలు, ప్రజా సంఘాలు సంయుక్తంగా కార్యాచరణకు దిగడం అవసరం.

ఈ పోరాటాలలో ప్రభుత్వ విధానాలలో మార్పులతోనూ తక్షణ డిమాండ్లను ప్రకటించగా తీసుకరావడమేకాక, ప్రస్తుత పరిస్థితిలో విస్తృతస్థాయిలో సాధ్యమైనదానికి ఐక్యతను సాధించడం కూడా అవసరం. అన్ని జాతీయ పక్ష ప్రజాతంత్రపార్టీలు, శక్తులతోపాటు ఇతర పార్టీలను అనుసరించి ఇబ్బందులకు గురవుతున్న ప్రజలను కూడా సమీకరించేందుకు మనం కృషిచేయాలి.

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగానూ, ప్రభుత్వ విధానాలలో మార్పులకోసం పోరాటాలు జరుపుతూనే, ప్రజలలో గల అసంతృప్తిని అభివృద్ధి నిరోధకపార్టీలు, శక్తులు స్వార్థపర వర్గాలు తమ స్వప్రయోజనాలకు వినియోగించుకుండా చూసేందుకు అప్రమత్తతతో వుండాలి.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా వచ్చేనెల 3 వ తేదీన దేశవ్యాపితంగా నిరసన దినాన్ని పాటించవలసినిదిగా జాతీయ పక్ష, ప్రజాతంత్ర పార్టీలు జాతీయ స్థాయిలో సంయుక్తంగా పిలుపునివ్వడం హర్షణీయం. ఈ పిలుపును దృఢీకరిస్తూ వచ్చేనెల 3 వ తేదీన జాతీయ నిర్వహించి పెద్ద ఎత్తున ప్రదర్శనలు, సభలను నిర్వహించవలసిందిగా మేము కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో తగినవిధంగా పాల్గొనవలసిందిగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని కార్మికులను, ఉద్యోగులను మేము విజ్ఞప్తి చేస్తున్నాం.

హర్తాళ్‌ను జయప్రదం చేసేందుకు అన్ని స్థాయిలలోను తక్షణమే సంయుక్త కమిటీలను ఏర్పాటుచేయవలసిందిగా అన్ని జాతీయ పక్ష ప్రజాతంత్ర పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నాము.

106 గురు ఉన్న విమానం పేలుడు

న్యూయార్క్, ఏప్రిల్ 22

106 గురు ప్రయాణీకులను తీసుకు వెళ్ళున్న ఒక బోయింగ్ విమానం ఇంధన సమస్యతో పశ్చిమ నియాగరా జలపాతం దగ్గర పేలిపోయిందని పాన్ అమెరికన్ ఎయిర్‌వేస్ వెబ్‌సైట్ తెలిపింది.

నీరు, ఎరువుల వాడకంపై ప్రదర్శన

కర్నూలు, ఏప్రిల్ 23

నీరు వాడకంలోనూ, రసాయనిక ఎరువులను పొదుపుగానూ, ఎక్కువ పంటసాయం లభించే విధంగానూ చేయటంలో పరిజ్ఞానాన్ని అందజేయటానికి కర్నూలుజిల్లాలోని వివిధ ప్రాంతాలలో వ్యవసాయశాఖ డెమాన్‌స్ట్రేషన్ ప్లాట్ల ఏర్పాటు చేయనున్నది.

ఆయుధాలకోసం సోవియట్‌పై పూర్తిగా ఆధారపడబోము

— సాదత్

న్యూయార్క్, ఏప్రిల్ 22

ఆయుధాలకోసం పూర్తిగా సోవియట్ పైనే ఆధారపడడం మానివేశామని ఈజిప్టు అధ్యక్షులు అన్వర్ సాదత్ చెప్పారు.

అయుధ సంపత్తితో ఈజిప్టు విధానాలపై ఒత్తిడికి సోవియట్ యత్నిస్తోందని ఆయన ఆరోపించారు.

అమెరికా వాణిజ్య న్యూయార్క్ టైమ్స్‌కు చెందిన అంతర్జాతీయ వ్యవహారాల విభాగపు సి. ఎల్ సల్జబర్గర్‌కు ఆయన యిచ్చిన ఇంటర్వ్యూ నేడు ప్రకటించి ఇచ్చింది.

"నాకు ఆయుధాలు అమ్మేందుకు అమెరికా సిద్ధమయితే, ఎంతోసంతోషం...కొత్తఅమ్మకాలపై సంప్రదింపులు జరపవలసి సోవియట్ భావించినా సరే నాకు సంతోషమే" అన్నారు.

"తులనాత్మక అభివృద్ధి విధానాన్ని అనుసరించే ఆకాంక్షను నాకు నొక్కి చెప్పారు. వాషింగ్టన్‌తో సంబంధాలు మెరుగుపడడం అంటే మాస్కోతో సంబంధాలు దెబ్బతినడం కాదని గట్టిగా చెప్పారు" అని సల్జబర్గర్ రాశారు

అక్టోబర్ యుద్ధం మొదటి అయిదారోజులు సంబంధాలు గణనీయంగా క్షీణించినట్లు ఏ మాత్రం అనిపించలేదు. అమెరికా విజ్ఞప్తిచేస్తే విషయం సరిగా లిస్తున్నామని ఏ మాత్రం సంకోచించలేదు "అర్థిల్లు చేసి చూపలేదు" అని సాదత్ అన్నారనీ ఆ విలేకరి తెలిపాడు

మధ్యధరా సముద్రంలో సోవియట్‌కు నౌకాస్థావరాలివ్వలేదని అయన స్పష్టం చేశాడు

అమెరికా పరిశీలన

ఈజిప్టుకు అయుధాలను అమ్మే విషయాన్ని అమెరికా జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని అమెరికా రక్షణమంత్రి జేమ్స్ ష్లెసింగర్ తెలియజేశారు.

ఐరాసవద్ద పేలుడు

ఐ రా స, ఏప్రిల్ 22

ఐ. రా. స. వద్ద వాణిజ్య భవనంలో ఉదయం పెద్దపేలుడు జరగడంతో ఇండోనేషియా, బుడాంలకుచెందిన ఐ రా స దౌత్య కార్యాలయానికి నష్టం వాటిల్లింది.

వేసిన కార్యాలయంకూడా కొంతదెబ్బ తిన్నదట,

నిరుపయోగమైన కొత్తగూడెం ఆసుపత్రి

కొత్తగూడెం, ఏప్రిల్ 2

36 వేలమంది కార్మికులుగల కొత్తగూడెంలోని ప్రధాన ఆసుపత్రిలో పరిమిత సౌకర్యాలు, అనుభవజ్ఞులైన డాక్టర్లలేకపోవడం వల్ల ప్రమాదకరమైన అత్యవసర వైద్య సహాయం కావలసిన కేసులను కూడా అన్యం ఆసుపత్రికి సంపవలసి వస్తున్నది

ఈ నెల 19 న శ్రీ వంట రాయుడు అనే బొగ్గు గనిపని కార్మికుడు గనిలో ప్రమాదానికి గురి అయినందువల్ల ఎముకలు విరిగి మూత్రకోశం కూడా దెబ్బ తిన్నది. ఈ కార్మికునికి కొత్తగూడెం ఆసుపత్రిలో చికిత్స ఏర్పాట్లు లేనందువల్ల అమ్మం ఆసుపత్రికి వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీ కోడాటి శంకరయ్య తీసుకెళ్ళారు.

ఈ ప్రమాదం అధికారుల పూర్తి నిర్లక్ష్యంవల్ల జరిగింది

ఈ ఆసుపత్రిలో తక్షణమే సర్జన్‌ను నియమించాలని లేనిపో ఎటువంటి పరిణామాలు సంభవించినా దానికి పూర్తి బాధ్యత మేనేజ్‌మెంట్ వహించవలసి వుంటుందని సింగరేణి కార్మిక్ వర్కర్స్ యూనియన్ కేంద్ర సమితి హెచ్చరిస్తున్నది.

చిన్నపతికల ఎడిటర్ల సమావేశం

విజయవాడ ఏప్రిల్ 22

ఆంధ్రప్రదేశ్‌లోని చిన్న పేపర్ల ఎడిటర్ల, పబ్లిషర్ల సమావేశం యీ నెల 26వ తేదీ ఉదయం యింక్కడి ప్రెస్ క్లబ్‌లో జరుగుతుంది.

మందుల పరిశీలన

(1 వ పేజీ తరువాయి)

అవసరమైనట్లయితే అందుకు ప్రభుత్వం వెనుకాడబోదని అన్నారు.

కర్తృత్వార్థకపు జీవితఖైదు

ప్రస్తుతం ప్రభుత్వ ఎరువులలో గల మందుల, సౌందర్యపోషకాల వర్గం క్రింద మందులు, యితర వస్తువులు కర్తృత్వార్థకపు జీవిత ఖైదు విధించేందుకు అవకాశం వుంటుందని అన్నారు

మందుల కర్తృత్వపై సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానంగా మంత్రి పై విషయాన్ని తెలిపారు.

మందుల పరిశీలనను ప్రస్తుతం వున్న యంత్రాంగం అసంతృప్తికరంగా వుందన్న విషయాన్ని అంగీకరించారు. యంత్రాంగాన్ని పటిష్టపరచం చేయటం అవసరమని చెప్పారు

పరిశీలన పెండింగు వుండటంవల్ల కొంత మంది కర్తృత్వాదులు తప్పించుకొనిపోతున్నారని నిందితులు సభ్యులు శ్రీ నాథన్ కోరారని విమర్శించారు.

కర్తృత్వాదులను విచారించడానికి ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటుచేయాలని శ్రీమతి లక్ష్మీకుమారి మందాదేవ్ సూచించారు

అయితే మంత్రి ఈ సూచనను తిరస్కరించారు.

కాన్పూర్ గూడ్స్ విషాద ఘటనవల్ల సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

భూసంస్కరణ చట్టాలకు రాజ్యాంగ రక్షణలు

లోక్‌సభలో వ్యవసాయ స్టేట్ మంత్రి శ్రీ సింఘే వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

కొన్ని రాష్ట్రాలు రూపొందించిన భూసంస్కరణల చట్టాలకు రాజ్యాంగ రక్షణ కల్పించేందుకు పార్లమెంటు సమావేశం కాలంలోనే ప్రభుత్వం బిల్లును తీసుకువస్తుందని వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎన్. సింఘే నేడు లోక్‌సభలో చెప్పారు.

వ్యవసాయశాఖ బడ్జెట్ చర్చలో జోక్యం చేసుకుంటూ ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, హరియాణా, కర్నాటక, కేరళ, పంజాబ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ చట్టాలు రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూలులో చేర్చాలని ప్రభుత్వం భావిస్తున్నదని శ్రీ సింఘే అన్నారు.

"పక్షపాతి రాష్ట్రాలకు ఒకే ఆహార మందడం సమస్యపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం చేయలేదు. వెంటనే చేయాలని కూడా భావించడం లేదు" అని అన్నారు.

రాష్ట్రాలతో సంప్రదించకుండా కేంద్రం నిర్ణయం చేయదని డి. యం. కె. సభ్యులకి తెలియచేస్తూ ఆహార సమస్యకు సంబంధించి ప్రాంతీయ వైఖరిని తమిళనాడు తీసుకోలేదని అన్నారు.

దక్షిణ భారతదేశంలో మాత్రం అంకాలు ఆమోదించినదని అని శేఖరను మిగతా మూడు రాష్ట్రాలనుండి వేరుచేస్తున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడులు మిగతా రాష్ట్రాలు, కర్నాటక తన అవసరాలను తీర్చుకోలేదు. అయితే మరోతరహాకు చెందినది అని చెప్పారు.

సభ్యుల విమర్శ

తర్వాత పాల్గొంటూ భూసంస్కరణల అమలులో సత్తా నడకపట్ల కాంగ్రెసు, కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీల సభ్యులు తీవ్ర విమర్శ చేశారు

ఎటిష్టవంతంగా భూసంస్కరణలబట్టాన్ని అమలుపరచడం ద్వారా మాత్రమే ఆహార ఉత్పత్తి పెంచటం సాధ్యమవుతుందని సభ్యులు సూచించారు

తర్వాత ప్రారంభించిన మార్క్సిస్టుపార్టీ సభ్యులు శ్రీ భట్టాచార్య ప్రస్తుత వ్యవసాయ విధానం రైతాంగంలోని ధనికులకేతప్ప మేలు చేయదని విమర్శించారు.

ప్రభుత్వవిధానం అభివృద్ధి నిరోధకం విధానానికి తిలాంజలి

కాంగ్రెసు సభ్యులు శ్రీ కె సూర్యనారాయణ పాగుదాసులు ప్రయోజనకరమైన ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు ధరల హామీలేక పోవటాన్ని విమర్శించారు.

తన 19 శ్రీ వంట రాయుడు అనే బొగ్గు గనిపని కార్మికుడు గనిలో ప్రమాదానికి గురి అయినందువల్ల ఎముకలు విరిగి మూత్రకోశం కూడా దెబ్బ తిన్నది. ఈ కార్మికునికి కొత్తగూడెం ఆసుపత్రిలో చికిత్స ఏర్పాట్లు లేనందువల్ల అమ్మం ఆసుపత్రికి వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీ కోడాటి శంకరయ్య తీసుకెళ్ళారు.

ఈ ప్రమాదం అధికారుల పూర్తి నిర్లక్ష్యంవల్ల జరిగింది

ఈ ఆసుపత్రిలో తక్షణమే సర్జన్‌ను నియమించాలని లేనిపో ఎటువంటి పరిణామాలు సంభవించినా దానికి పూర్తి బాధ్యత మేనేజ్‌మెంట్ వహించవలసి వుంటుందని సింగరేణి కార్మిక్ వర్కర్స్ యూనియన్ కేంద్ర సమితి హెచ్చరిస్తున్నది.

లక్నో యూనివర్శిటీ మూసివేత

లక్నో, ఏప్రిల్ 2

లక్నో యూనివర్శిటీ విరవధికంగా మూసివేస్తున్నట్లు నేడిక్కడ ప్రకటించారు

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ అదికారులతో సుదీర్ఘ చర్చల అనంతరం మూసివేత నిర్ణయాన్ని వైస్‌ఛాన్సలర్ ఎ. కె. ముస్తాఫా ప్రకటించాడు.

పరీక్షల వాయిదా

వేసవి సెలవులు ముందుగా పరీక్షలు నిర్వహించడం జరగదని కాన్పూర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ కాన్పూర్‌లో ప్రకటించారు.

మే ఆఖరు వరకు విద్యుత్ కోత

హైదరాబాద్, ఏప్రిల్ 22

మే ఆఖరువరకు విద్యుత్ వినియోగంపై ప్రస్తుత ఆంక్షలు కొనసాగుతాయని విద్యుత్ బోర్డు చైర్మన్ శ్రీ వి. వి. గంగోపాధ్యాయ నేడిక్కడ ప్రకటనలో తెలియచేశారు.

రాష్ట్ర గ్రిడ్‌కు విద్యుత్ సరఫరా చేసే హైదరి స్టేషన్లలో నీటి నిల్వ అనంతృప్తికరంగా వున్నందున మార్చి 18 వ తేదీన విద్యుత్ వినియోగంపై ఆంక్షలు విధించడం జరిగింది.

ఫ్యాషన్ పెరేడ్ పోటీలు

విజయవాడ, ఏప్రిల్ 22

భారత మహిళా మండలి వార్షికోత్సవం సందర్భంగా యీనెల 28వతేదీ సాయంత్రం మహిళామండలి కార్యాలయంలో ఫ్యాషన్ పెరేడ్ ఏర్పాటు చేయబడింది.

ఈ పోటీలో పాల్గొనదలచినవారు, వారి సంరక్షకులు లిఖితపూర్వక అనుమతి పత్రముతోసహా యీనెల 24 వ తేదీలోపల శ్రీధరుడు, భారత మహిళామండలి, గవర్నరుపేట, విజయవాడ-2 కు అందచేయాలని కార్యదర్శి కోరుతున్నారు. 26 వ తేదీ సాయంత్రం పై కార్యాలయంలో ఇంటర్వ్యూ జరుగుతుంది.

బీహార్ పరిస్థితిపై కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు పరిశీలన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

బీహార్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ వల్ల ఏర్పడిన పరిస్థితి గురించి కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు నేడు కొంతసేపు చర్చించింది.

నేటి సాయంత్రం బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ ఇక్కడికి రానున్న దృష్ట్యా పరిస్థితిని సమగ్రంగా చర్చించలేదు.

ఢిల్లీ రావలసిందిగా శ్రీ గఫూర్‌ను ఆహ్వానించినది, రాష్ట్రపరిస్థితికి సంబంధించిన అన్ని విషయాలపై ఆయనతో చర్చలు జరుపుతామని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శంకరదయాళ్ శర్మ సమావేశానికి తెలిపారు.

ఉన్నతస్థాయి ప్రయత్నాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

బీహారు మంత్రివర్గానికి సంబంధించి 'చిక్కులు' తొలగించడానికి ఉన్నత స్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శర్మ, రక్షణ శాఖ మంత్రి శ్రీ జగజీవన్ రాంతోను, విదేశాలు నాయకుల్లో ఒకరైన శ్రీ రామలక్ష్మణ్ సింగ్ యాదవ్‌తోను విడివిడిగా చర్చలు జరిపారు.

ఆ తదుపరి ఎ.ఐ.సి.సి ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్, శ్రీమతి యం. చంద్రశేఖర్ విడివిడిగా శ్రీ జగజీవన్‌రాంతోను కలుసుకొని చర్చలు జరిపారు.

శ్రీయుతులు డి. ఎన్. తివారి, శంకర్ దయాళ్‌సింగ్, శ్రీ రామలక్ష్మణ్‌సింగ్ యాదవ్‌లుకూడా రక్షణమంత్రితో చర్చలు జరిపారు.

తిరుగుబాటు నాయకులు శ్రీనాగేంద్రయా, శ్రీ జమునానాయక్ నేడిక్కడకు వచ్చారు, ఇంకా కొంతమంది రేపు రానున్నారు.

సుప్రీం కోర్టుచే ప్రభుత్వ ఉత్తర్వులు కొట్టివేత

పి. టి. ఐ. ఉద్యోగుల వేతనాలపై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

పాత్రికేయులు రెండవ వేతన సంఘం సిఫారసులను అమలుపరచమన్న ప్రభుత్వం ఆదేశాలను ఉత్తర్వు పి. టి ఐ వార్తా సంస్థకు సంబంధించినంతవరకు వెల్లడి నేరదని సుప్రీంకోర్టు నేడు కొట్టివేసింది.

అయితే వేతనసంఘం సిఫారసుల నాటికి పి. టి. ఐ. ఉద్యోగులు యూనియన్ ఫెడరేషన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఉద్యోగులకు వేతనాల చెల్లింపును కొనసాగించాలని పి. టి. ఐ యాజమాన్యాన్ని కోర్టు ఆదేశించింది.

కేంద్రప్రభుత్వం నియమించిన మరో వేతనసంఘం వేతనాలు తిరిగి నిర్ణయించే దాకా ఈ ఒప్పందం ప్రకారమే వేతనాలు చెల్లింపు కొనసాగుతుంది.

పి. టి. ఐ. కి సంబంధించినంతవరకువేతన సంఘం సిఫారసులు సహేతుకంగాలేవని న్యాయమూర్తి శ్రీ డి. జగన్‌మోహనరెడ్డి తన తీర్పులో తెలిపారు.

ఉద్యోగులు స్వయంగా కోరినడిమాండ్లకు సంస్థ ఆర్థికశక్తికి మించి వేతన సంఘం సిఫారసులు వున్నాయని తెలిపారు.

ఇదే విషయంలో ఇండియన్ నేషనల్ ప్రెస్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

పకటన

తూర్పుగోదావరిజిల్లా, పిఠాపురంతాలూకా పిఠాపురం గ్రామ కాపుపెద్దలు పిఠాపుర మహారాజావారి సమక్షాన నరసింహారావు తెలియజేయునది:

నా భార్య అయిన సీతారత్నం అనే నేను తేది 19-6-72 వ తేదీ అర్ధరాత్రి ఇంటినుండి కొంత సొమ్ముతో పారిపోయింది. దగ్గిలా విచారించగా వ్యభిచార వృత్తిల

ఏప్రిల్ 25 న ప్రజాస్వామ్య పరిరక్షణ దినం

బీహార్ కమ్యూనిస్టు సమితి పిలుపు

పాట్నా, ఏప్రిల్ 22

అక్రమపిల్లలకూ బ్లాక్‌మార్కెటింగుకూ మితరాలని ఎన్టీఆర్ వ్యతిరేకంగా ఈనెల 25 న రాష్ట్రవ్యాప్తంగా బీహార్ కమ్యూనిస్టు సమితి ప్రజాస్వామ్య పరిరక్షణ దినాన్ని పాటించాలని నిర్ణయించింది

ఇదివరకు రైతాంగ వ్యవసాయ కార్మికులు చిన్న దుకాణాదారులు వినియోగదారులు సహకారంలో అక్రమ పిల్లల వెలికితీత ఉద్యమాన్ని ప్రారంభించాలని కూడా నిర్ణయించింది

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి ఈనెల 17 మంది 14 మంది అక్కడి సమావేశమై భారత సంఘటన సమితి ముఖ్యులు పాల్గొంటారు ఆందోళన నూతన వ్యూహాన్ని, బిహార్ శాసనసభ రద్దుకు ఆందోళన జరపాలని అది చేసిన తీర్మానాన్ని ఎత్తిచూపింది

బిహార్ శాసనసభను రద్దు చేయాలని భారత సంఘటన సమితి చేసిన డిమాండును కమ్యూనిస్టు సమితి గట్టిగా వ్యతిరేకించింది ఈ డిమాండుకు సర్వోదయ నాయకులు జయప్రకాష్ నారాయణ ఆశీర్వదనాలు వున్న విషయం అందరికి తెలిసిందే

ఈ డిమాండ్‌ను జనసంఘ్ ఎస్ ఎస్ పి యితర అభివృద్ధి నిరోధక గ్రూపులు బలపరిచాయి రాష్ట్ర శాసనసభ రద్దును విస్తృతంగా ఆందోళనను రగల్చటానికి జరిగేలా ప్రయత్నం చేస్తున్నాయి

ఈ దుష్ట చర్యను వ్యతిరేకిస్తూ కమ్యూనిస్టు సమితి ఈ విధంగా చెప్పింది ధరలను తగ్గించటానికానీ, విద్యార్థుల యితర డిమాండ్లతోగానీ మరే యితర వర్గానికి చెందిన ప్రజల డిమాండ్లతోగానీ అసెంబ్లీ రద్దు డిమాండ్‌కు సంబంధంలేదు ఇది వాస్తవంగా దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేయదల చిన అభివృద్ధి నిరోధక చీకటి శక్తుల డిమాండు మాత్రమే

బలిగెంచిన ప్రయత్నం

అసెంబ్లీ రద్దును జరిగించి ప్రయత్నం చేస్తున్న అభివృద్ధి నిరోధక శక్తులను ప్రస్తావిస్తూ శాసనసభ విస్తరణను అసాధ్యం చేయడంచేత కొన్ని పార్టీల అసాధారణ ప్రవర్తనను శాసనసభ్యులే బహిరంగంగా రాజీనామా చేయిందటానికి అనువరించేటట్టు ప్రయత్నాలను, అసెంబ్లీ రద్దుచేయించటానికి నడుపుకున్న ఆందోళనను ప్రజలు గమనిస్తున్నారని కమ్యూనిస్టు సమితి తెలిపింది పార్లమెంటరీయేతర ఎన్నికలద్వారా అధికారాన్ని కైవసం చేసుకునే వైఖరిని కొన్ని మితవాదపార్టీలు నగ్నంగా ప్రదర్శిస్తున్నాయి

ప్రజలలోని ప్రత్యేక ఆసంతృప్తిని పార్టీ రాజకీయ ప్రజాస్వామ్యంధికగా మళ్ళించాలని రాజకీయ పార్టీల అభ్యర్థులను ఎన్నికలద్వారా కాకుండా ప్రజలే తమ అభ్యర్థులను నేరుగా నియమించాలని ఇటీవల జయప్రకాశ్ నారాయణ ఆయన అనుచరులు చేసిన ప్రకటనవల్ల రాజకీయపార్టీలను పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయటానికి ప్రస్తుతం సడుపడుతున్న విద్యార్థి" ఉద్యమాలు ఉద్దేశాలేమిటో రుజువు అవుతున్నవి

ప్రస్తుత ఆందోళనలోని అభివృద్ధి నిరోధక దుష్ట ప్రయత్నాలవల్ల జాగరూకతతో వ్యవహరించాలని కమ్యూనిస్టు సమితి ప్రజలను హెచ్చరించింది

"అగస్టులో జరుగనున్న రాష్ట్రపతి ఎన్నికల్లో అభివృద్ధి నిరోధక అభ్యర్థికి యితోధిక అవకాశాలు కల్పించటానికి పాడ్యమైనన్ని శాసనసభలను రద్దు చేయించాలని వెనుక, ఆనంద్‌మార్గ్ ఆర్ ఎస్ ఎస్. జనసంఘ్ గూండాలు నేపథ్యంలో సాగించిన లూటీలముందు ఆ కమ విల్వదానల అక్రమ లాభాపేక్షలను కొనుగోలుచేసుకుంటూ ప్రజలనుండి ఎక్కడికి అయిన అనిపించిన అసమర్థులైన ప్రభుత్వం పూర్తిగా స్తంభించిపోయి పరిస్థితి మార్చి 18 దూరాన్ప్రభుత్వ కరపత్రసదినం పెద్దసంఖ్యలో అనాయకులైన ప్రజలపై కాల్పులు జరపటం, దంపటం, గాయపరచటం మళ్ళించుకోవటం ఎన్నులలో పెళ్ళి షాపులు పిలా పగ్గ హాలు పత్రికా కార్యాలయాల దహనాలకు లూటీలకు పూనుకొన్నవారు యస్ యస్ ఆనందమార్గ్ గూండాలకు నిరాటంకంగా తిరుగనివ్వటం ఇవన్నీ ప్రభుత్వ అసమర్థతను విదర్శనం"

మార్చి 18 న జరిగిన దహనకాండకు సెర్చ్‌లైట్ సంపాదకుడు దృష్టిలో బహుశా యిది జరగనకాక పోవచ్చు కాని ఈ ఘోరమైన విధ్వంసకాండను విప్లవ నాయకులను గురించి ఆ పత్రికా సంపాదకుడు ఎమంటారు

మార్చి 17 న సెర్చ్‌లైట్ కార్యాలయంపై దాడి విషయం దురదృష్టకరమైన ఘటనకు సంబంధించి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థినాయకులు శ్రీ శంకుశరన్ శ్రీ వాత్సవ నిదానాన్ని వ్యక్తం చేశారు"

భారత కమ్యూనిస్టు పార్టీని దూషించటానికి శ్రీ రావ్ ఈ క్రింది కారణాలను సాకు చేసుకున్నారు భారతకమ్యూనిస్టుపార్టి కార్యలను సెర్చ్‌లైట్ ఇండిస్తూ వచ్చింది అందువల్ల సెర్చ్‌లైట్ కమ్యూనిస్టుపార్టీపై విషం పెట్టివుండవచ్చు: ఇందులో ఆర్ యస్ యస్ ఆనంద మార్గ్‌లు హస్తంలేదు ఎందుచేతనగా సెర్చ్‌లైట్ వారిని విమర్శించలేదు సెర్చ్‌లైట్ సంపాదకుని లాంటి ఎర్రి కమ్యూనిస్టు వ్యతిరేకులు కమ్యూనిస్టుపార్టికి వ్యతిరేకంగా ప్రారంభించిన పరికొత్త దుష్ట విష్వప్రచారం ఇది

ఎ.ఐ.టి.టి.ఇ.యు డి.టి.ఓ. గుంటూరు బ్రాంచి ఎన్నికలు

గుంటూరు, ఏప్రిల్ 21

ఆలిండియా టెలిగ్రాఫ్ ట్రాఫిక్ ఎంప్లాయీస్ యూనియన్ కి వ తరగతి డి టి ఓ గుంటూరు బ్రాంచి జనరల్‌బాడీ సమావేశం ఈనెల 14 న జరిగింది 1974 వ సంవత్సరానికి నూతన ఆఫీసు బేరర్లను ఎన్నుకున్నారు

శ్రీ ఎస్ నరసింహం అధ్యక్షులుగా శ్రీ కె యల్ నరసయ్య శ్రీ యస్ వి రత్నం ఉపాధ్యక్షులుగా, శ్రీ కె గాంధి కార్యదర్శిగా, శ్రీయుతులు బి గిరిరాజు, టి సుబ్బారావు సహాయ కార్యదర్శులుగా, శ్రీ కె రామ ఖజాంచీ కోశాధికారిగా, శ్రీ బి త్రిదరరావు ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, శ్రీ ఇ వి దేవదాయ్ సహాయ కోశాధికారిగా, మరో 9 గురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు

ఏలూరు బ్రాంచి ఎన్నికలు

ఆలిండియా టెలిగ్రాఫ్ ట్రాఫిక్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ యూనియన్ ఏలూరు బ్రాంచి జనరల్‌బాడీ సమావేశం ఈనెల 7 న ఏలూరులో శ్రీ కె నరసింహారావు అధ్యక్షతన జరిగింది

శ్రీ కె నరసింహారావు అధ్యక్షులుగానూ, శ్రీ ఎ హెచ్ రామచంద్రరావు కార్యదర్శిగానూ, శ్రీ డి శ్రీనివాసరావు సహాయ కార్యదర్శిగానూ శ్రీ నూర్ మొహమ్మద్ కోశాధికారిగానూ శ్రీ రజా అహ్మద్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగానూ ఎన్నికయ్యారు ఆడిటర్‌గా శ్రీ పి రాముడును కో ఆప్ట్ చేసుకొన్నారు

కల్తీ నేరానికి జరిమానా

విజయవాడ ఏప్రిల్ 23

కల్తీచేయబడిన సీట్ కాఫీ ను అమ్మిన నేరానికి యిక్కడి కెనాల్‌రోడ్డులోని న్యూ ఆంధ్ర దర్బార్ హోటల్ ప్రొప్రయిటర్ శ్రీ సి కె మోయిదును విస్తరి అడిషనల్ జ్యూడిషియల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ కె సత్యనారాయణరావు ఈ నెల 19 న రు 500 జరిమానా విధించారు ఈ కేసును విజయవాడ మున్సిపాలిటీ ఫుడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె రాధాకృష్ణమూర్తి దాఖలు చేశారు

ఆఫ్ఘనిస్తాన్-చైనాల వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

వాణిజ్య, వస్తు మార్పిడి ఒప్పందంపై ఆఫ్ఘనిస్తాన్-చైనాలు సంతకం చేశాయి రెండు దేశాల ప్రతినిధులు ఒప్పందాలపై నిన్న సంతకాలు చేశారని కాబూల్ రేడియో తెలియచేసింది

బంగ్లాతో టర్కీ దౌత్య సంబంధాలు

అంకారా ఏప్రిల్ 22

బంగ్లాదేశ్‌తో టర్కీ దౌత్య సంబంధాలను ఏర్పాటుచేసుకున్నట్లు టర్కీ విదేశాంగకార్యాలయం నేడు ప్రకటించింది

త్వరలో రాయబారులను మార్పిడి చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నది.

రేడియో

గురువారం ఏప్రిల్ 25

శక 1896 వైశాఖ 5

హైదరాబాద్ - ఎ

40.4 మీ 7140 కి.హెర్ట్జ్

6.10 భక్తిరంజని శ్రీరామ సప్తకం, సంప్రదాయ కీర్తనలు, 7.15 సంస్కృత వరదయం కిరాతార్జునీయం - శేషవసంతుల సంభాషణ 7.30 లలిత సంగీతం, గోపాలం ఎప్పుడియ బృందగానం: 1.10 చిత్రసీమ వరసురాలు, కుంకుమ రేఖ, వల్లెటూరి చిన్నోడు, కాస్కేడర్ కూకురు, కన్న కొడుకు, భక్త ప్రహ్లాద 7.45 చిత్ర సీమ ఎస్ వి రా సుబ్రహ్మణ్యం పాడిన పాటలు 8.00 రేడియోయ్యాక ప్రసంగం - పాలంకి వెంకట రామచంద్రమూర్తి 8.15 లలిత సంగీతం, ఎ వి పావితి 8.30 వివాహ వయః పరిమితి పెంపుపై - కుటుంబ నియంత్రణ ప్రసంగం, 8.45 జానపద గేయాలు 9.30 అఖిల భారత నాటకం 10.30 ప్రసార సమాప్తి

విజయవాడ

307.1 మీ (840 కి.హెర్ట్జ్)

6.00 భక్తిరంజని: దేశభక్తి గేయం, దక్షిణదాస్ కీర్తనలు సన్నుతి గీతాలు 7.30 భక్తి పిల్మ్ సంగీతం దేవకోటిలు అంతా మన మంచికే, మృత హృదయాలు, 7.45 సంగీత శిక్షణ (జూనియర్లకు) 8.20 ఎమ్ దేవరాజు నాదస్వరం 11.45 చిత్రతరంగిణి మంచిరోజులు వచ్చాయి, నీకు నీకు యితి, విచిత్ర బంధం, ప్రేమనగర్, మానవుడు దానవుడు: 1.20 చిత్రతరంగిణి పంతోదారులు కిలాడీ బుల్లోడు, అబ్బాయి గారు అమ్మాయిగారు 2.10 ఎమ్ దేవరాజు నాదస్వరం 6.20 చిత్రతరంగిణి గత్తఫిత్తు, బాకీదారుగారి అమ్మాయి చిన్నారి స్నేహితులు 6.30 జానపద గేయాలు 8.45 తరువాత పార్లమెంటులో 9.30 అఖిలభారత నాటకం, 10.30 సమాప్తి

Raka PENS & BALL PENS
MANUFACTURED BY ASHOK TRADING CO.
35A, BOMBAY TIMBER MARKET
REAY ROAD, BOMBAY-10
REQUIRED STOCKISTS IN EVERRY CITY

హౌస్‌ఫుల్ కలక్షన్లతో నడుస్తూంది!
వరోజూ 3 ఆటలు
సెంటిఫోర్ సంకలన సెక్స్ క్వీన్
'జీసస్ అమన్' నటించిన
ఈ గిన్నిఫిల్మ్స్
మనో రంజన్ A
(విశాఖపట్నం)
RD బర్మన్
హిందీలో



టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా జమీ దగ్గుమిల్లి గ్రామ పంచాయితీ ఎలియాలోని యాదిగిరవ ఉన్నతపాఠశాలలో చేపట్టిన పనులకు సీలు చేసిన టెండర్లు ది 3-5-74 వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలవరకు యాదిగువనుదంతకం చేసినవారిచే తీసుకొనబడును వదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు టెండరు దారుల సమక్షములో తెరువబడును ప్రతి టెండరుదారు నూటికి రు 5.00 లు (అక్షరాల అయిదు రూపాయలు) బొప్పున టెండరు ధరావతు చెల్లించి టెండరుతో దాఖలు చేయవలెను ఏ ఒక్క టెండరు నైనా లేక అన్ని టెండర్లనైనా నమ కారణము తెలుపకయే విదారించుట హక్కు పంచాయతీకి కలదు మిగతా విషయములు ఆఫీసులో తెలుసుకొనవలయును

1. ఊరచెర్వు రిపేరుచేసి రేవులు కట్టుట.

ఎస్టిమేటు మొత్తం	రు 20,000 లు
ధరావతు మొత్తం	రు 1 000 లు

శాకర్ల వెంకటరత్నం,
సర్పంచ్,
జమీదగ్గుమిల్లి గ్రామ పంచాయితీ
గుడివాడ తాలూకా
22.4.74.

ముచ్చటైన అచ్చుపనులకు
స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్
విజయవాడ-520004, ఫోన్ 75302.

ప్రతిష్ఠంగా పనిచేయటానికి ప్రథమ స్థానం పొందినది ఎన్నుకొండి
టెక్స్‌మో



TEXMO
మోటార్ పంపుసెట్లు
మోనోబ్లాక్ సెట్లు
టెక్స్‌మో ఇండస్ట్రీస్
జ్ఞానాంబికా మిల్స్ పోస్టు, కోయంబత్తూరు 641029
బ్రాంచీలు 4-3-129 హిల్‌స్ట్రీట్, సికింద్రాబాద్-500003.
పార్కురోడ్, విజయవాడ-520001.
VSK&CO.71-607 TEL

వార్తా పత్రికల విచారణ కమిటి చట్టబద్ధమైనదే

కలకత్తా హైకోర్టు తీర్పు

కలకత్తా ఏప్రిల్ 22

వార్తా పత్రికల ఆర్థిక వివరాలను తెలుపుమనేందుకు విధించిన కమిటీ "రద్దుబద్ధమైనది చెల్లుబడిఅవుతుంది అని కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి యం.యం దత్తా నేడు తీర్పు చెప్పారు

స్టేట్స్‌మన్ పత్రిక తరపున దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై తీర్పు చెప్పుతూ ప్రభుత్వం దురుద్దేశంతో లేక పెద్ద పత్రికలపట్ల లేక పిటిషనర్ల పట్ల కక్షతో వ్యవహరించలేదని న్యాయమూర్తి చెప్పారు ప్రజా ప్రాముఖ్యత దృష్ట్యా నిర్మించిన అంశంపై విచారణ జరిపి ఉద్దేశంతో కమిటీని నియమించినట్లు న్యాయమూర్తి చెప్పారు

అయితే విచారణ దుర్వినియోగ విచారణ కమిషన్‌లు పత్రికలను విచారించి ప్రభుత్వం దాని చేసిన నోటిఫికేషన్ సరైనది కాదని న్యాయమూ చెప్పారు కోర్టు ఆదేశించిన ప్రకారం నోటిఫికేషన్‌ను సవరించి వరకు విచారణ కమిటి ఎడిషనల్‌గా నలుగురు పత్రికలపై దర్యాప్తు తీసుకోవాలని కోర్టు పేర్కొన్నది

మరట్వాడాలో రైళ్ళ బంద్

బొంగాబాద్, ఏప్రిల్ 22

పాక్షికంగా జరిగిన మరట్వాడా రైలు బంద్ ఎంతవరకూ అనేకచోట్ల రైళ్ళను అందోళనకారులు నిలుపుచేశారు

బొంగాబాద్ జిల్లా లాతూరు, వైజనాథ్ సమీపం వద్ద పట్టాలపైకూర్చుని రైళ్ళరాకపోకలను పూర్తిగా కాని లేక పాక్షికంగాని నిలుపు చేయడంజరిగింది

బొంగాబాద్ పట్టణంలో కర్ఫ్యూను యిరవై రెండున్నర గంటలు సడలించి తిరిగి విధించారు.

న్యాయ విచారణ

పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని మహారాష్ట్ర ఎత్తిపట్టిన మంత్రి శ్రీ కె సి పాటిల్ ప్రకటించారు

పశ్చిమజర్మనీ, ఈజిప్ట్ ఉమ్మడి కమిషన్

కైరో ఏప్రిల్ 21

ఆర్థిక సాంస్కృతిక పారిశ్రామిక రాజకీయ సహకారాన్ని పెంపొందించుకొనేందుకు పశ్చిమ జర్మనీ ఈజిప్టు మధ్య ఉమ్మడి కమిషన్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరం ఈజిప్టు, పశ్చిమ జర్మనీలు అంగీకరించాయని అధ్యక్షుడు సాదాత్ పత్రికల్లో తెలిపారు

ఈ విషయం జర్మనీ రాష్ట్రపతి విల్లీబ్రాంట్‌తో తర్వాత సంప్రదింపులు పై విధంగా అంగీకారానికి వచ్చినట్లు అయన తెలిపారు కమిషన్ త్వరలో సమావేశమవుతుందని ప్రారంభిస్తుందని అన్నారు

ప్రస్తుత పరిస్థితులలో యూరోప్ అరబ్ సంబంధ సహకారం ఎంతో అవసరమని అన్నారు ప్రాంతంలో శాంతి స్థిరత్వం నెలకొల్పడానికి స్నేహపూర్వక వాతావరణంలో జరపవలసిన అన్నారు

కోవూరులో నిరవధిక నిరశన విరమణ

తహశీల్దారు హామీ దృష్ట్యా

కోవూరు ఏప్రిల్ 23

అధిక ధరలను వ్యతిరేకంగా నెల్లూరు జిల్లా కోవూరులో జూనెల 15 వ తేదీనుండి ఆమరణ నిరాహార దీక్ష పూనిన శ్రీ అహ్మద్ సాహెబ్ పురస్ గాంధీ 19 వ తేదీ సాయంత్రం కోవూరు తహశీల్దారు యిచ్చిన హామీపై వారిచ్చిన నిమ్మరసం తీసుకొని దీక్ష విరమించారు

కోవూరులో అన్ని వార్డులలో హోటళ్ళపోలు పెట్టేందుకు, స్థానికంగా లభ్యమయ్యే నిత్యావసర వస్తువులనుండి నేరుగా హోటళ్ళకు అందజేసేటట్టు, వార్డు వార్డులోనూ కార్డులు పంపిణీ ప్రారంభించే ఏర్పాట్లు చేయుటకు హామీ యిచ్చారు

సాపైటింపేడతో వస్తున్న బస్సు ఆకోటాను పేర్కొనకుండా కార్డు పద్ధతిద్వారా పంపకం చేసేందుకు తక్కెడ సమీపంలు, ఎరువులు తదితర కంట్రోలు వస్తువులను గ్రామ అధిక పక్ష కమిటీ చూచనలమేరకు పంపకంచేయుటకు అంగీకరించారు నిరాహారదీక్షను విరమించడమైంది

తాలూకా రైతు సంఘ నాయకులు శ్రీ గునుపాటి రామచంద్రయ్య తాలూకా కమ్యూనిస్టుసమితికార్యదర్శి శ్రీ కె చంద్రమోహన్ తదితరులు యీ సందర్భంగా నిరాహారదీక్ష శిబిరం వద్ద చేరిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నిరాహార దీక్ష చేసిన శ్రీ గాంధీని అభినందించారు

స్థానిక మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ కిలా పోలయ్య, కమ్యూనిస్టు అభిమాని శ్రీ కె మోహన్‌రావు తదితరులు యీ నిరాహారదీక్ష జయప్రదానికి పూర్తి తోడ్పాటు నిచ్చారు

పాతఏరువారిపల్లెలో అగ్నిప్రమాదం

కనిగిరి, ఏప్రిల్ 23

ప్రకాశంజిల్లా, కనిగిరి తాలూకా పాతఏరువారిపల్లె గ్రామంలో ఈ నెల 18 న మధ్యాహ్నం 12½ గంటలకు అగ్నిప్రమాదం సంభవించి 50 యిళ్ళు 15 ఫుల్ దాన్యం 4 గడ్డివాములు కాలిపోయి దాదాపు 60 వేల రూపాయలు నష్టం కలిగింది స్థానిక కమ్యూనిస్టుపార్టీ సభ్యులను తక్షణ సాయానికి కృషి చేసింది

ప్రభుత్వం కలిగి అగ్నిబాధితులకు తగు సహాయం చేయవలసినదిగా తాలూకా కమ్యూనిస్టుసమితి ఒక ప్రకటనలో కోరింది (వి. వి)

కానిస్టేబుల్ భార్యకు రు. 10 వేలు

ఎక్స్‌గ్రేషియా మంజూరు

హైదరాబాద్ ఏప్రిల్ 22

గుంటూరుజిల్లాకు చెందిన పేరకూరపాడు పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ మృతిచెందిన కానిస్టేబుల్ శ్రీ పల్లారిపాడిక్యారావు భార్యకు రు 10 వేలు ఎక్స్‌గ్రేషియా పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ అబ్దుల్ సలాం ఖాన్ మంజూరు చేశారు

శ్రీ పాడిక్యారావు గత నవంబర్‌లో డ్యూటీలో వుండగా మృతిచెందారు

ఢిల్లీ కార్పొరేషన్ నిధుల దుర్వినియోగం

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 22

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ నిధులను ఎవరైన దుర్వినియోగ పరిచినట్లుగా తేలితే వారిపై దర్యాప్తు తీసుకోవడానికి ప్రభుత్వం వెనకాడబోదని నేడు లోక్‌సభలో హోం వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ రాంనివాస్ మిర్ధా తెలియచేశారు

కమ్యూనిస్టుసభ్యులు శ్రీ ఎస్ యం బెనర్జీ, కాంగ్రెసు సభ్యులు శ్రీ కరిబూషణ్, శ్రీ గంగాదేవ్, మార్క్సిస్టు సభ్యులు శ్రీ మదురయుహ్లాన్ ప్రవేశ పెట్టిన పాక్షిక తీర్మానానికి సమాధానం చెబుతూ కొంతమంది కార్పొరేషన్ ఉద్యోగులు కొన్ని వ్యాపార సంస్థలతో కుమ్మక్కై తప్పుడు రశీదులు సృష్టించి డబ్బును దుర్వినియోగం చేసినట్లు కేంద్ర నేరపరిశోధక శాఖకు ఏప్రిల్ 16 వ తేదీన ఫిర్యాదు అందిందని ఆయన తెలిపారు

ఆ వ్యాపార సంస్థలు ఆ తరువాత పేర్లు మార్చుకొన్నాయని, ఇందులో సంబంధించిన కేసు ఏప్రిల్ 17 తేదీన రిజిస్టర్ చేసి దర్యాప్తు జరపబడుతున్నదని ఆయన తెల్పారు

కార్పొరేషన్ స్టోర్సులో కొంతసామాగ్రి కొరత వుందనాన్ని కేంద్ర నేర పరిశోధక శాఖ కనుగొన్నదని ఆయన తెలిపారు

కార్పొరేషన్ నిబంధనలను విరుద్ధంగా కొన్ని బూటకపు సంస్థలను ఈ వ్యవహారంతో సంబంధమున్నదా అన్ని శ్రీ యస్ యం బెనర్జీ అడిగారు

కార్పొరేషన్‌కు చెందిన 10 గోదాములు ఒక స్టోర్సు సీలుచేయబడి సామాగ్రినంతా లెక్కచూడటం జరుగుతుందని ఆ విషయాన్ని కూడా పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు

విశ్వశాంతి విద్యానికేతన్ వార్షికోత్సవం

పీలాం ఏప్రిల్ 22

ఈ నెల 13 వ తేదీన విశ్వశాంతి విద్యానికేతన్ ప్రథమ వార్షికోత్సవం జరిగింది సభ ప్రారంభానికిముందు డా॥ గోరంట్ల సుబ్బారావు పతాకావిష్కరణ చేశారు

సభకు పీలాం మునిసిపల్ కమిషనర్ శ్రీ యస్ వి సుబ్బారావు అధ్యక్షత వహించారు పాఠశాల వ్యవస్థాపకులు శ్రీ కొండ్రగుంట చంద్రం వార్షిక నివేదికను సమర్పించారు సభలో శ్రీ అమృతమిలి పూర్ణచంద్రరావు శ్రీ పెద్దభొట్లసుబ్బారావుయ్య ప్రసంగించారు ఉపాధ్యాయులు విద్యార్థులకు డా॥ కె సదానందరావు బహుమతులను పంపిణీ చేశారు రచయిత శ్రీ నాజర్ దళంచే పల్నాటి యుద్ధం బుర్రకథ చెప్పబడింది పారితోషిక ప్రదర్శన శ్రీమతి వి. కృష్ణ కుమారి వందన సమర్పణతో సభ ముగిసింది

వరంగల్ లో నిషేధాజ్ఞలు

వరంగల్, ఏప్రిల్ 22

వరంగల్ పట్టణంలో ఈ నెల 20 నుండి 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించారు

ఎరువులకుంభకోణం

రాజుపాలెం సమితిలో

నర్సారావుపేట ఏప్రిల్ 23

గుంటూరు జిల్లా నర్సారావుపేట తాలూకాలో రాజుపాలెం పంచాయతీ సమితి అధ్యక్షులు కొందరు సభ్యులు డిమాన్స్ట్రేటర్‌ను లోబరచుకొని తమ యిష్టం వచ్చిన రైతుల పేర్లు వ్రాసి ఈ నెలలోనే 240 యూరియా కట్టలను కాజేశారు

ప్రతిపక్ష గ్రూపుకు చెందిన 20 మంది ఈ విషయాన్ని జిల్లా కలెక్టరుకూ, పై అధికారులకు తెలియజేశారు (వి వి)

కామ్రేడ్ మోల్ మహాసభకు దాస్‌మున్షీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

కామ్రేడ్ (పోలిటికల్ యువ కమ్యూనిస్టులీగ్) మహాసభకు హాజరయేందుకు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రొఫెసరు అమర్ ప్రేమరంజన్ దాస్ మున్షీ నేడు రాత్రి మాస్కో వెళ్ళారు

మూడు సంవత్సరాల కొకసారి జరిగే ఈ మహాసభకు ప్రతినిధిగా ఆయన హాజరవుతున్నారు

సర్కారు భవనాల నిర్మాణ పథకం

కర్నూలు ఫిబ్రవరి 22

పక్కా బిల్డింగులు లేని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు స్థానిక ప్రజలనుండి రు 27 వేలు విరాళంగా వసూలుచేసి రెండు గదులుగల పక్కా భవనాన్ని నిర్మించి యివ్వాలని గత శనివారం యిక్కడ జిల్లాపరిషత్ సమావేశం నిర్ణయించింది

బిల్డింగుల్ వారికి అవసరమైన మిగతా మొత్తాన్ని బిల్డింగు విభులనుండి వసూలూర్చాలని నిర్ణయించింది ఈ పథకం క్రింద 10 స్కూళ్ళను తీసుకున్నారు

జూదరులకు శిక్ష

నందిగామ, ఏప్రిల్ 23

గత నెల 21 న నందిగామ సర్కిలు యిన్స్పెక్టరు శ్రీ యం కె మోహనరావు ఎస్ఐస్ సిబ్బంది సహాయంతో గోల్డన్ బుడాపెస్ట్ పేకాటపై దాడిచేసి పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకొని వారినుండి రు 1043 సొమ్ము స్వాధీనం చేసుకున్నారు ముద్దాయిలకు యీ నెల 20 న నందిగామ మెజిస్ట్రేట్ రు 750 జరిమానా విధించారు

కమ్యూనిస్టు పార్టీకి పెండ్లి కానుక

కొత్తగూడెం ఏప్రిల్ 23

కొత్తగూడెం పట్టణ ఎదార్థి సమాజ్ కార్యకర్త శ్రీ యండిగంటి అప్పారావు జయలక్ష్మిల వివాహం యీ నెల 15 న యిక్కడ శ్రీ పట్టికొండ రామకోటయ్య ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీకి వధూవరులు రు 21/- కానుకగా యిచ్చారు

నేషనల్ సేవింగ్స్ ప్రకటన

1974 ఏప్రియల్ 1వ తేదీ నుంచి
నేషనల్ సేవింగ్స్ సెక్యూరిటీలు,
అకౌంట్లమీద పెంచిన వడ్డీరేట్లు,
ఈ దిగువ కనబరిచారు-

సెక్యూరిటీలు. అకౌంట్లు	ఇదివరకటి రేట్లు పాలకు	పెంచిన రేట్లు పాలకు
పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంక్	4%	5%
నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు IV- V ఇష్యూలు	7.5% (చక్రవడ్డీ)	8.25% (చక్రవడ్డీ)
పోస్టాఫీసు టైమ్ డిపాజిట్లు :		
1 వం	6%	6.75%
2 వం	7%	7.5%
3 వం	7%	7.5%
5 వం	7.25%	8%
5 వం.ల పోస్టాఫీసు రికరింగ్ డిపాజిట్ అకౌంట్లు	6.75%	7.25%
10 వం ల పోస్టాఫీసు సి టి డి అకౌంట్లు	4.75%	5.25%
15 వం ల పబ్లిక్ ప్రొవిడెంట్ ఫండ్ అకౌంట్లు	5.3%	5.8%

వన్ను రియాయితీ లభిస్తుంది వడ్డీమీద వన్ను లేదు.

మిగిలిన పథకాలన్నిటిమీద లభించే వడ్డీని కలుపుకుని 3,000 రు ల వరకు వన్ను లేదు

ఇప్పుడు పొదుపు చేయండి.
ఎక్కువ పొదుపు చేయండి.

జాతీయ పొదుపు మొత్తాల వ్యవస్థ
పో బా నం. 88 నాగపూర్
davp 74/1

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి వెంకటేశ్వరరావు, ఎడిటర్ సి రామచారి, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-520004, R. No. 1138/57.